ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
Publisher&Editor: 9391690609,Office :7893003409
aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

సుఖ అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

గురువారం 12 డిసెంబర్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 255 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

‘పర్యాటక’ కాలుష్యం.. టాప్ 3లో భారత్



## ఢిల్లీ మెట్రోకు సై.. హైదరాబాద్
# మెట్రోకు నై



- నెల రోజుల క్రితమే కేంద్రానికి ఫేజ్-2 డీపీఆర్ సమర్పణ
- రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలను పట్టించుకోని కేంద్రం

హైదరాబాద్, డిసెంబర్ 11 (అక్షరం న్యూస్)

‘తెలంగాణ అభివృద్ధి కోసం ఎవరి వద్దకైనా వెళ్తాం. రాష్ట్ర ప్రయోజనాలపై బేషజాలకు తావులేకుండా వ్యవహరిస్తాం. ప్రధాని మోదీ నాకు పెద్దన్న లాంటివారు. ఆయనను అడిగి పెండింగ్ ప్రాజెక్టులన్నింటిని క్లియర్ చేయించుకుంటాం’ అంటూ బీరాలు పలికినా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. హైదరాబాద్‌లో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టాలనుకున్న మెట్రోరైల్ ఫేజ్-2 ప్రాజెక్టుకు ఆమోదముద్ర వేయించలేకపోతున్నారు. ఆ ప్రాజెక్టుకు సంబంధించిన సమగ్ర నివేదిక (డీపీఆర్)ను రాష్ట్ర మంత్రివర్గం ఇప్పటికే ఆమోదించి, గత నెల 4న కేంద్రానికి పంపింది. కానీ, ఇప్పటివరకు ఆ డీపీఆర్‌పై

# సింగరేణి ఆర్థికసాయం
## సివిల్స్ మెయిన్స్‌కు 20 మంది ఎంపిక




హైదరాబాద్, డిసెంబర్ 11 (అక్షరం న్యూస్) యూపీఎస్సీ మెయిన్స్ 2024 ఫలితాల్లో తెలంగాణ అభ్యర్థులు సత్తా చాటారు. ఈ ఏడాది తొలిసారిగా రాష్ట్రం నుంచి సివిల్స్ మెయిన్స్ పరీక్షలకు హాజరైన అభ్యర్థులకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందించింది. సివిల్స్? సాధించే లక్ష్యంతో ప్రిపేరయ్యే పేద కుటుంబీకులకు అండగా నిలిచేందుకు రాజీవ్ సివిల్స్ అభయ హస్తం పథకాన్ని ఈ ఏడాది తొలిసారిగా అమలు చేసింది. సింగరేణి సంస్థ అధ్వర్యంలో 135 మందికి రూ. లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించింది. ఈ ఏడాది ఆగస్ట్ 26న ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి వీరికి చెక్కులు పంపిణీ చేశారు.

మిగతా 2లో..

## అప్పులబాధతో
# కుటుంబం బలి

- స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టి నష్టపోయిన కుమారుడు
- తండ్రి, తల్లి, చెల్లి సహా గడ్డి మందు తాగిన కొడుకు
- ఎంజీఎంలో చికిత్స పొందుతూ నలుగురి మృత్యువాత
- మంచిర్యాల జిల్లా కాసిపేటలో తీవ్ర విషాదం

2లో..



## నెలాఖరు నాటికి ఇందిరమ్మ ఇళ్ల సర్వేను
# పూర్తి చేయాలి

రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి






## 2,155 కోట్లతో భద్రాచలం, కొవ్వూరు
# రైల్వేలైన్‌కి గ్రీన్ సిగ్నల్



## మోహన్‌బాబు దాడిపై
# భగ్గుమన్న జర్నలిస్టులు

- మీడియా ప్రతినిధిపై దాడి ఘటనలో మోహన్‌బాబుపై కేసు
- మనోజ్‌పై దాడి కేసులో మోహన్‌బాబు మేనేజర్ అరెస్ట్
- శాంతి భద్రతలకు విఘాతం కలిగితే కఠిన చర్యలు
- విష్ణు, మనోజ్‌కు రాచకొండ సీపీ సుధీర్‌బాబు వార్నింగ్

2లో..





# ఉత్తమ పంచాయతీగా చిల్లపల్లి

## ‘ఉమెన్ ఫ్రెండ్లీ పంచాయతీ’ విభాగంలో రెండో ర్యాంకు
## రాష్ట్రపతి నుంచి అవార్డు స్వీకరించినపెద్దపల్లి కలెక్టర్




పెద్దపల్లి, డిసెంబర్ 11 అక్షరం న్యూస్

పెద్దపల్లి జిల్లా మంథని మండలం చిల్లపల్లికి జాతీయ పంచాయతీ పురస్కారం వరించింది. కేంద్ర పంచాయతీరాజ్ శాఖ 9 అంశాలను పరిగణలోకి తీసుకొని దేశవ్యాప్తంగా ఉత్త మ పంచాయతీలకు దీన్‌దయాళ్ ఉపాధ్యా య్ పంచాయత్ సతత్ వికాస్ పురస్కారాలు ప్రకటించింది. ఉమెన్ ఫ్రెండ్లీ పంచాయతీ విభాగంలో చిల్లపల్లి గ్రామ పంచాయతీకి 2022-23 సంవత్సరానికిగాను రెండో ర్యాంకు వచ్చింది. బుధవారం ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో



# సిఈఐఆర్ పోర్టల్ ద్వారా జిల్లా పోలీసులు రికవరీ చేసిన 220 మొబైల్ ఫోన్లను బాధితులకు అందసిన జిల్లా ఎస్పీ

**తెలంగాణ కేసరి భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్ 12**

జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న భాదితులకు సిఈఐఆర్ పోర్టల్ ద్వారా రికవరీ చేసి తిరిగి వారికి అందజేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలియజేసారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో సిఈఐఆర్ పోర్టల్ ద్వారా అందుకున్న ఫిర్యాదులతో బాధితులు కోల్పోయిన మొబైల్ ఫోన్లను కనిపెట్టడం జరిగితుందన్నారు. గత నెల రోజుల వ్యవధిలో మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న 220 మంది భాధితులకు బుధవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో తిరిగి వారి ఫోన్లను అప్పగించడం జరిగింది.కనిపెట్టడం జరింగిందని తెలిపారు.మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న బాధితులు వెంటనే సిఈఐఆర్ పోర్టల్ లో ఆన్లైన్ ద్వారా అడిగిన అన్ని రకాల వివరాలను కచ్చితంగా నమోదు చేసుకుంటే సంబంధిత పోలీస్ స్టేషన్ నుండి తిరిగి వారి మొబైల్ ఫోన్లను ట్రాక్ చేసి కనిపెట్టడం జరుగుతుందని తెలియజేశారు. కావున ఎవరైనా తమ మొబైల్ దొంగిలించబడినా,పోగొట్టుకున్నా వెంటనే సిఈఐఆర్ పోర్టల్ ద్వారా తిరిగి వారి మొబైల్ ఫోన్ లను పొందవచ్చునని తెలిపారు.పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న తమ మొబైల్ ఫోన్ వివరాలను పొందుపరిచి ఫిర్యాదు చేయగలిగితే అట్టి ఫోన్లను సులభంగా కనిపెట్టవచ్చుని ఈ సందర్భంగా ఎస్పీ తెలిపారు.పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ను అవతల వ్యక్తి వినియోగించాలని ప్రయత్నించినప్పుడు మాత్రమే అట్టి మొబైల్ ను ట్రేస్ చేయగలమని అన్నారు.ఈ సందర్భంగా బాధితుల మొబైల్ ఫోన్లను కనిపెట్టి వారికి అందజేయడంలో కృషి చేసిన జిల్లా పోలీస్ అధికారులు మరియు సిబ్బందిని ఎస్పీ అభినందించారు.అనంతరం వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామీ,ఐటి సెల్ ఇంచార్జి సీఐ నాగరాజు రెడ్డి మరియు ఐటి సెల్ సభ్యులు విజయ్,రాజేష్,నవీన్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.




# చిల్లపల్లికి జాతీయ పురస్కారం

ఎన్‌పీఏ (నేషనల్ పంచాయతీ అవార్డు)ను రాష్ట్రపతి ద్రౌపది ముర్మ చేతుల మీదుగా పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీహర్ష అందుకున్నారు. పురస్కారంతోపాటు రూ.75 లక్షల నగదు పారితోషికం అందజేశారు. నగదు పారితోషికాన్ని గ్రామ అభివృద్ధికి వినియోగిస్తామని చెప్పారు.

మంథని మండలం చిల్లపల్లి గ్రామానికి వచ్చిన జాతీయ పంచాయతీ అవార్డును జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్మ చేతుల మీదుగా స్వీకరించారు. ఢిల్లీలో నిర్వహించిన జాతీయ పంచాయతీ అవార్డుల ప్రధాన కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీతో కలిసి పాల్గొన్నారు.

2022-23 వ సంవత్సరంలో మహిళా ఫ్రెండ్లీ పంచాయతీలలో దేశంలోనే మంథని మండలం చిల్లపల్లి గ్రామపంచాయతీ ఉత్తమ పంచాయతీగా ఎంపికైంది. గ్రామంలోని ఆరు సంవత్సరాల పిల్లలందరినీ ఐసిడిఎస్ లో రిజిస్టర్ చేయడం, గ్రామ సభలలో మహిళలు ఉత్సాహంగా పాల్గొనడం, స్వశక్తి మహిళా సంఘాలకు రుణాలు అందడం, మాతా శిశు మరణాలు సున్నాకు తగ్గడం, బాలికల విద్య ప్రోత్సాహం వంటి కార్యక్రమాలు అమలు చేసినందుకు చిల్లపల్లి గ్రామం ఉత్తమ గ్రామం ఎంపికైంది.

ఉత్తమ మహిళా ఫ్రెండ్లీ గ్రామంగా ఎంపికైన చల్లపల్లి గ్రామానికి 65 లక్షల రూపాయల నగదు బహుమతి వచ్చిందని, ఈ నిధులను గ్రామ అభివృద్ధికి వినియోగిస్తామని కలెక్టర్ తెలిపారు. భవిష్యత్తులో ఇదే రీతిలో మహిళల అభ్యున్నతి కొరకు గ్రామంలో పనులు జరగాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో డిపిఓ వీర బుచ్చయ్య, జడ్పీ సీఈవో నరేందర్, డిఆర్డిఓ రవీందర్, డివిజనల్ పంచాయతీ అధికారి సతీష్ కుమార్, ఎంపిడిఓ పూర్ణ చందర్ రావు, మండల పంచాయతీ అధికారి శేషా సూరి, డిపిఎం రజాక్, పంచాయతీ కార్యదర్శి రాం కిషోర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మనోజ్ క్షమాపణలు.. హైకోర్టు మెట్లెక్కిన మోహన్ బాబు

**హైదరాబాద్, డిసెంబర్ 11: (అక్షరం న్యూస్)**

గత రెండు రోజులుగా జరుగుతున్న మంచు ఫ్యామిలీ వివాదానికి ఇంకా తెరపడలేదు. నిన్న రాత్రి జరిగిన పలు నాటకీయ పరిణామాల మధ్య మోహన్ బాబు ఆస్పత్రిలో చేరిన సంగతి తెలిసిందే. ఈ వివాదం పట్ల పోలీసులు సీరియస్ అయ్యారు.. నేడు మంచు కుటుంబసభ్యులు విచారణకు హాజరుకావాల్సిందిగా పోలీసులు నోటీసులు జారీ చేశారు.. ఈ నోటీస్ లపై అభ్యంతరం వ్యక్తం చేసిన మోహన్ బాబు హైకోర్టును ఆశ్రయించారు. తనకు ఇచ్చిన నోటీస్ ను రద్దు చేయాలని ఆ పిటిషన్ లో కోరారు%ా

ఇదిలా ఉంటే గత రాత్రి మోహన్ బాబు మీడియా ప్రతినిధులపై దాడి చేయడంతో ఇవాళ మీడియా సంఘాలు న్యాయం కోసం ధర్నాకు దిగాయి.. మోహన్ బాబుపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు మీడియా ప్రతినిధులు. ఈ నేపథ్యంలోనే ఆయన మీడియాతో మాట్లాడుతూ%ా% తన కోసం వచ్చిన జర్నలిస్టులకు ఇలా జరగడం బాధాకరం అంటూ క్షమాపణ కోరుతున్నానని వెల్లడించారు.

నాన్న సారీ చెప్పాలి

తనకు సపోర్ట్ చేయడానికి వచ్చిన జర్నలిస్ట్ లకు ఇలా జరగడం చాలా బాధాకరంగా ఉంది అంటూ కామెంట్ చేశారు. మీడియా ప్రతినిధులపై దాడి చేయడం తప్పే అని, తన తండ్రి మోహన్ బాబు చేసిందే తప్పే అని అన్నాడు. అంతేకాకుండా, మీడియా జర్నలిస్ట్ పై దాడి చేసి తప్పు చేసిన తన మోహన్ బాబు ఫాంహౌస్ నుంచి బయటికి వచ్చి క్షమాపణలు చెప్పాలని మంచు మనోజ్ డిమాండ్ చేశారు. మంచు మోహన్ బాబు ఫాంహౌస్ గేట్ దగ్గరే కూర్చుని మోహన్ బాబు బయటికి రావాలని చెప్పాలని డిమాండ్ చేశారు.

నేను ఆస్తి అడగలేదు

"నేను కానీ, నా భార్య కానీ ఎప్పుడూ ఆస్తి, డబ్బులు అడగలేదు. నా భార్య 7నెలల గర్భవతిగా ఉన్న నాటి నుంచి చాలా ఇబ్బందులు పడుతున్నాను. ఇప్పటి వరకు అన్ని అనుభవించా.. ఇక ఆగలేను. అలాగే రాత్రి అమ్మ ఆస్పత్రిలో ఉంది అంటూ రాత్రి అబద్దాలు చెబుతున్నారు. నాపై ఆరోపణలు చేస్తున్నారు. నా భార్య పేరును లాగుతున్నారు. నా పిల్లలను లాగుతున్నారు" అంటూ మంచు మనోజ్ ఎమోషనల్ అయి కన్నీరు పెట్టుకున్నారు.

ప్రేమించుకున్న అమ్మాయిని పెళ్లి చేసుకోవడం తప్పా

"నేను చేసిన తప్పు ఏం లేదు. ఎంతో ప్రేమించిన అమ్మాయిని పెళ్లి చేసుకున్నా అంతే. అదే చేసినా తప్పా.. నా కోసం మౌనిక వచ్చింది. వాళ్ల ఇంటి నుంచి డబ్బులు ఏం తీసుకురాలేదు. ఆమె కోసం నేను నిలబడ్డాను. అది వాళ్లకు నచ్చలేదు. అన్న కంపెనీల్లో పనిచేశాను. వాళ్ల కోసం పనిచేశాను. పాటలు చేశాను. వాళ్ల సినిమాల్లో చేశాను. డైరెక్షన్ చేశాను. ఎప్పుడూ డబ్బులు అడగలేదు" అంటూ ఎమోషనల్ అయ్యాడు మంచు మనోజ్.

# అప్పులబాధతో కుటుంబం బలి

**హైదరాబాద్, డిసెంబర్ 11: (అక్షరం న్యూస్)**

ఏ మాత్రం అవగాహన లేని రంగం.. డబ్బులు సంపాదించాలనే ఆశ.. అప్పులు చేసి మరీ స్టాక్ మార్కెట్లో పెట్టుబడులు పెట్టాడు ఆ యువకుడు.. చివరికి నష్టాలు రావడం.. చేసిన అప్పులు తీర్చేమార్గం లేక కుటుంబంతోపాటు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ విషాద ఘటన మంచిర్యాల జిల్లా తాండూర్ మండలం కాసిపేటలో జరిగింది. వివరాలిలా.. కాసిపేటకు చెందిన సముద్రాల శివప్రసాద్ (26) ల్యాబ్ టెక్నీషియన్‌గా పని చేస్తున్నాడు.

డబ్బు సంపాదించాలనే ఆశతో స్టాక్ మారెట్‌లో పెట్టుబడుల కోసం యూట్యూబ్‌లో చూసి అవగాహనకు వచ్చాడు. తెలిసిన వారి దగ్గరల్లా సుమారు రూ. 40 లక్షలు అప్పు చేసి స్టాక్ మారెట్‌లో పెట్టాడు. చివరకు నష్టాలు వచ్చాయి. చేసిన అప్పులు, వాటికి వడ్డీలు పెరిగిపోవడంతో ఏం చేయాలో దికుతోచని స్థితిలోపడ్డాడు. అప్పులిచ్చిన వాళ్లు ఒత్తిడి చేయడంతో శివప్రసాద్ కొన్ని నెలల క్రితం ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లి.. అక్కడ ఆత్మహత్యాయత్నం చేశాడు. అకడి 108 సిబ్బంది ఇచ్చిన సమాచారంతో శివప్రసాద్‌ను తల్లిదండ్రులు ఇంటికి తీసుకొచ్చారు.

ఈ క్రమంలో అప్పులు తీర్చే మార్గం లేక శివప్రసాద్‌తో పాటు తల్లిదండ్రులు మొండయ్య (60), శ్రీదేవి (50), అక చైతన్య (చిట్టి (30)-దివ్యాంగురాలు) మంగళవారం తెల్లవారుజామున కూల్‌డ్రింక్‌లో గడ్డి మం దు కలుపుకొని తాగారు. వీరి అరుపులు విని వచ్చిన చుట్టుపక్కలవారు వారిని వరంగల్‌లోని ఎంజీఎంకు తరలించారు. అకడ చికిత్స పొందుతూ సముద్రాల మొండయ్య, ఆయన భార్య శ్రీదేవి, కూతురు చైతన్య, కుమారుడు శివప్రసాద్ మృతి చెందారు. శివప్రసాద్ మేనమామ కోలేటి రమేశ్ ఫిర్యా దు మేరకు తాండూర్ ఎస్‌ఐ డీ కిరణ్‌కుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు. తాండూర్ సీఐ కుమారస్వామి, ఎస్‌ఐ ఎంజీఎంకు వెళ్లి మృతదేహాలను పరిశీలించారు.

# రాష్ట్రవ్యాప్తంగా..జర్నలిస్టుల ఆందోళన

**హైదరాబాద్, డిసెంబర్ 11: (అక్షరం న్యూస్)**

సినీనటుడు మోహన్‌బాబు కుటుంబంలో వివాదం బుధవారం ఓ కొలిక్కి వచ్చింది. జల్‌పల్లిలోని మోహన్‌బాబు ఇంటి వద్ద రెండు రోజులుగా నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు పోలీసుల జోక్యంతో తాత్కాలికంగా సద్దుమణిగాయి. మోహన్‌బాబు కుమారులు విష్ణు, మనోజ్‌ను రాచకొండ సీపీ సుధీర్‌బాబు వార్నింగ్ ఇచ్చారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగేలా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టంచేశారు. మనోజ్‌ను బైండోవర్ చేయగా శాంతి భద్రతలకు విఘాతం కలిగించనని మనోజ్ లక్ష రూపాయల బాండ్‌ను అందజేశాడు. మోహన్‌బాబును కూడా విచారణకు రావాలని పోలీసులు నోటీసులు పంపారు. కానీ అనారోగ్యంతో దవాఖానలో చికిత్స తీసుకుంటున్నానని మోహన్‌బాబు పోలీసులకు తెలిపారు. పోలీసుల నోటీసులపై స్టే విధించాలని హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పోలీసుల ఎదుట మోహన్‌బాబు హాజరుపై మినహాయింపును ఇచ్చిన కోర్టు విచారణను ఈ నెల 24కు వాయిదా వేసింది. కుటుంబ వివాదంలో పోలీసులు, మీడియా అతిగా జోక్యం చేసుకోవద్దని సూచించింది.

మోహన్‌బాబుపై కేసు, మేనేజర్ అరెస్ట్

జల్‌పల్లిలోని నివాసం వద్ద ఓ మీడియా ప్రతినిధిపై మోహన్‌బాబు దాడి చేయడంపై పహాడీషరీఫ్ పోలీసులు కేసు నమోదు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా టీయూడబ్ల్యూజే, పలు జర్నలిస్ట్ సంఘాలు ఆందోళనకు దిగాయి. టీయూడబ్ల్యూజే రాష్ట్ర కోశాధికారి మోతె వెంకట్‌రెడ్డి, మేడ్చల్ జిల్లా, కాప్రా ప్రెస్‌క్లబ్ జర్నలిస్టులు రాచకొండ సీపీ ఆఫీస్ ముందు ధర్నా చేశారు. మోహన్‌బాబును అరెస్ట్ చేయాలని సీపీని కోరారు. మనోజ్‌పై దాడి కేసులో మోహన్‌బాబు మేనేజర్ కిరణ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. మరో నిందితుడిగా ఉన్న వినయ్‌రెడ్డి కోసం గాలిస్తున్నారు.

నాన్న చాలా మంచివాడు!

మీడియాపై దాడికి మా నాన్న తరఫున క్షమాపణలు. నాన్న చాలా మంచివాడు. కొందరి మాటలు విని మా నాన్న నన్ను శత్రువుగా చూస్తున్నారు. నేను ఆస్తి కోసం గొడవ పడటం లేదు. మోహన్‌బాబు యూనివర్సిటీలో అన్యాయానికి గురైన విద్యార్థుల తరఫున మాట్లాడినందుకు గొడవ మొదలైంది. నా 7 నెలల కూతురు, నా భార్యను గొడవలోకి లాగుతున్నారు. పోలీసులు నిష్పాక్షపాతంగా కేసు దర్యాప్తు చేయాలి. మంచు మనోజ్

అదే నాన్న చేసిన తప్పు

ప్రతీ ఇంట్లోనూ సమస్యలు ఉంటాయి. సమస్యలు పరిష్కారమవ్వాలని పెద్దలు కోరుకుంటారు. మమ్మల్ని విపరీతంగా ప్రేమించడమే మా నాన్న చేసిన తప్పు. మా నాన్న ఓ మీడియా ప్రతినిధిపై ఉద్దేశపూర్వకంగా దాడి చేయలేదు. అది అనుకోకుండా జరిగింది. మంచు విష్ణు

# 'పర్యాటక' కాలుష్యం.. టాప్ 3లో భారత్

న్యూఢిల్లీ, డిసెంబర్ 11 : అంతర్జాతీయ, దేశీయ పర్యాటకం ద్వారా వెలువడుతున్న కాలుష్య ఉద్గారాల్లో.. చైనా, అమెరికా, భారత్ దేశాల వాటా అత్యధికంగా ఉందని తాజా అధ్యయనం ఒకటి వెల్లడించింది.పర్యాటక కాలుష్య ఉద్గారాల్లో ఇవి మొదటి మూడు స్థానాల్లో నిలిచాయని 'క్వీన్స్‌లాండ్ వర్సిటీ' పరిశోధకులు లెక్కగట్టారు. 2009 నుంచి 2019 వరకు పదేండ్లలో 175 దేశాల దేశీయ, అంతర్జాతీయ పర్యాటకం వల్ల గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాల్లో పెరుగుదలను అంచనావేశారు. చైనాలో ఏటా పెరుగుతున్న (17శాతం) దేశీయ పర్యాటకం కారణంగా కాలుష్య ఉద్గారాలు 0.4 గిగాటన్నులు పెరిగిందని, అమెరికా వల్ల 0.2 గిగాటన్నులు, భారత్ వల్ల 0.1 గిగాటన్నులు కాలుష్యం భూ వాతావరణంలోకి చేరిందని అధ్యయనం తెలిపింది. పదేండ్లలో పర్యాటకం వల్ల కాలుష్య ఉద్గారాల విడుదల 3.7 నుంచి 5.2 గిగాటన్నులకు చేరుకుంది.



# సింగరేణి ఆర్థికసాయం

రాజీవ్ సివిల్స్ అభయ హస్తం సాయం అందుకున్న అభ్యర్థుల్లో 20మంది తాజాగా యూపీఎస్సీ మెయిన్స్? ఫలితాల్లోనూ విజేతలుగా నిలిచారు. వరంగల్ అర్బన్ జిల్లాకు చెందిన ఈ. సాయి శివాని, రాహుల్ శంకేషి, పోతరాజు హరి ప్రసాద్, విక్రమ్ బేతి, ఖమ్మం జిల్లాకు చెందిన నల్లమల సాయికుమార్, బానోతు నాగ రాజా నాయక్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాకు చెందిన కడారి శ్రీవాణి, గాదె శ్వేత, రాపర్తి ప్రీతి, మెదక్ జిల్లాకు చెందిన కుమ్మరి శ్రవణ్ కుమార్, రంగారెడ్డి జిల్లాకు చెందిన మొహమ్మద్ అశ్ఫాక్, తొగరు సూర్యతేజ, మహబూబాబాద్ జిల్లాకు చెందిన బెస్త ప్రియాంజలి, సిద్ధిపేటకు చెందిన నరిగె స్వామి, నాగర్‌కర్నూలుకు చెందిన గోకమల్ల అంజనేయులు, ఆదిలాబాద్‌కు చెందిన ఆర్.ప్రమోద్ కుమార్, వికారాబాద్‌కు చెందిన బి. ప్రహ్లాద్, జగిత్యాలకు చెందిన బురుగుపెల్లి నీరజ్ కుమార్, భద్రాద్రి కొత్తగూడెంకు చెందిన జస్వంత్ కుమార్, అసిఫాబాద్-కుమ్రంభీం జిల్లాకు చెందిన రామ్టెంకి సుధాకర్ మెయిన్స్? క్వాలిఫై అయిన జాబితాలో ఉన్నారు.

# ఢిల్లీ మెట్రోకు సై.. హైదరాబాద్ మెట్రోకు నై

## నెల రోజుల క్రితమే కేంద్రానికి ఫేజ్-2 డీపీఆర్ సమర్పణ

## రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలను పట్టించుకోని కేంద్రం



**హైదరాబాద్, డిసెంబర్ 11: (అక్షరం న్యూస్)**

'తెలంగాణ అభివృద్ధి కోసం ఎవరి వద్దకైనా వెళ్తాం. రాష్ట్ర ప్రయోజనాలపై బేషజాలకు తావులేకుండా వ్యవహరిస్తాం. ప్రధాని మోదీ నాకు పెద్దన్న లాంటివారు. ఆయనను అడిగి పెండింగ్ ప్రాజెక్టులన్నింటిని క్లియర్ చేయించుకుంటాం' అంటూ బీరాలు పలికినా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. హైదరాబాద్‌లో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టాలనుకున్న మెట్రోరైల్ ఫేజ్-2 ప్రాజెక్టుకు ఆమోదముద్ర వేయించలేకపోతున్నారు. ఆ ప్రాజెక్టుకు సంబంధించిన సమగ్ర నివేదిక (డీపీఆర్)ను రాష్ట్ర మంత్రివర్గం ఇప్పటికే ఆమోదించి, గత నెల 4న కేంద్రానికి పంపింది. కానీ, ఇప్పటివరకు ఆ డీపీఆర్‌పై మోదీ సర్కారు నుంచి ఎలాంటి స్పందన లేదు. ఫేజ్-2 కింద హైదరాబాద్‌లో 76.4 కి.మీ. మేర మెట్రో విస్తరణ కోసం రూ.24,269 కోట్ల అంచనా వ్యయంతో డీపీఆర్‌ను రూపొందించారు.ఇందులో కేంద్రం వాటాగా రూ.4,230 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వ వాటాగా రూ.7,313 కోట్లు, పీపీపీ కాంపొనెంట్‌గా రూ.1,033 కోట్లు వెచ్చించాలని, మిగిలిన రూ.11,693 కోట్లను రుణాల రూపంలో సమకూర్చుకోవాలని నిర్ణయించిన విషయం తెలిసిదే. కానీ, ఈ ప్రాజెక్టును ఏమాత్రం పట్టించుకోని కేంద్ర ప్రభుత్వం.. చాలా కాలం నుంచి పెండింగ్‌లో ఉన్న ఢిల్లీ మెట్రో ఫేజ్-4 ప్రాజెక్టుకు పచ్చ జెండా ఊపింది. రూ.6,230 కోట్లతో 26.4 కి.మీ. పొడవున నిర్మించనున్న ఈ ప్రాజెక్టుతోపాటు ఇతర రాష్ట్రాలకు సంబంధించిన మరో మూడు మెట్రో రైల్ డీపీఆర్‌లను ఆమోదించింది. దీంతో రేవంత్‌రెడ్డి సర్కారు నిర్లక్ష్యం వల్లే హైదరాబాద్ మెట్రో విస్తరణలో పురోగతి లేదన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలుకే నిధుల్లేక ఆపసోపాలు పడుతున్న రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కొత్త ప్రాజెక్టులకు నిధులు కేటాయించే పరిస్థితి లేనందునే హైదరాబాద్ మెట్రో విస్తరణ విషయంలో కేంద్రంపై ఒత్తిడి తీసుకురావడం లేదని తెలుస్తున్నది.

# నెలాఖరు నాటికి ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పూర్తి చేయాలి



**హైదరాబాద్, డిసెంబర్ 11: (అక్షరం న్యూస్)**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి మొబైల్ యాప్ ద్వారా నిర్వహిస్తున్న క్షేత్రస్థాయి సర్వే ప్రక్రియను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతికుమారి, రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ బుర్రా వెంకటేశం తదితరులతో కలిసి మంత్రి పొంగులేటి బుధవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో ఇందిరమ్మ ఇళ్ల సర్వే, గ్రూప్-2 పరీక్షల నిర్వహణ ఏర్పాట్లు, సామాజిక, ఆర్థిక స్థితిగతుల విశ్లేషణ కోసం చేపట్టిన ఇంటింటి సర్వే, హాస్టల్ విద్యార్థులకు కాస్మెటిక్ చార్జీల పెంపు అంశాలపై సమీక్ష నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం సర్వేను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పక్కాగా, పూర్తి పారదర్శకంగా జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కలెక్టర్లకు సూచించారు. ప్రజాపాలన కార్యక్రమం సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం రాష్ట్ర వ్యాప్తంగా 80 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారని, దశల వారీగా అర్హులైన వారందరికీ ప్రభుత్వం ఇళ్లను మంజూరు చేస్తుందని తెలిపారు. తొలివిడతగా ప్రస్తుతం రాష్ట్రంలో 4.50 లక్షల మందికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయనున్న నేపథ్యంలో క్షేత్రస్థాయి సర్వేను ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహిస్తూ, మొబైల్ యాప్ ద్వారా ఆన్లైన్లో వివరాలు నమోదు చేసేలా చూడాలన్నారు. ఇప్పటికే అన్ని జిల్లాలలో సర్వే ప్రక్రియ కొనసాగుతున్నక్రమంలో స్థానికంగా ఎలాంటి పరిస్థితులు నెలకొని ఉన్నాయి, క్షేత్రస్థాయిలో ఏవైనా ఇబ్బందులు తలెత్తుతున్నాయా, సర్వేకు వినియోగిస్తున్న మొబైల్ యాప్ లో ఇంకనూ ఏవైనా మార్పులు, చేర్పులు చేయాల్సిన అవసరం ఉందా? అని ఆయా జిల్లాల కలెక్టర్లను మంత్రి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏ ఒక్క దరఖాస్తుదారుడు మినహాయించబడకుండా ప్రతి గ్రామపంచాయతీ, మున్సిపల్ డివిజన్లు, వార్డులలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే జరగాలని, 500 మంది దరఖాస్తుదారులకు ఒకరు చొప్పున సర్వేయర్ ను, ఐదుగురు సర్వేయర్లకు ఒక సూపర్వైజర్ ను నియమించి మొబైల్ యాప్ వినియోగం, ప్రభుత్వ మార్గదర్శకాలపై పరిపూర్ణమైన అవగాహన కోసం జిల్లా, మండల స్థాయిలలో శిక్షణ ఇప్పించాలని అన్నారు. ఈ నెల 13,14 తేదీలలో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ఒక్కో సర్వేయర్ రోజుకు కనీసం 25 ఇళ్లను సందర్శించి సర్వే జరిపేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తూ, గడువులోపు పూర్తి చేయాలన్నారు. సర్వేకు వెళ్ళడానికి కనీసం ఒకరోజు ముందే దరఖాస్తుదారులకు సమాచారం అందించాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి ప్రజల సందేహాలను నివృత్తి చేస్తూ, వారికి అవసరమైన సమాచారం అందించేందుకు వీలుగా టోల్ ఫ్రీ నెంబర్ ను అందుబాటులో ఉంచాలని, ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను వెంటదివెంట పరిష్కరించాలని సూచించారు. ఎలాంటి ఆరోపణలకు తావు లేకుండా ఎక్కడికక్కడ ఇందిరమ్మ కమిటీలను సైతం సర్వే ప్రక్రియలో భాగస్వామ్యం చేయాలని సూచించారు. ఎక్కడైనా కమిటీలు లేకపోతే తక్షణమే ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లా ఇంచార్జ్ మంత్రి అధ్యక్షతన ఇందిరమ్మ ఇళ్ల సర్వే కార్యక్రమంపై జిల్లా స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించాలని, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని సూచించారు. ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పిల్లలకు అందించే డైట్ చార్జీలను 40 శాతం పెంచిందని, డైట్ చార్జీల పెంపు లాంచ్ కార్యక్రమంతో పాటు ఈ విద్యా సంస్థలను రెగ్యులర్ గా తనిఖీ చేయాలని, ఈ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన ఆహారం అంది దిశగా కృషి చేయాలని అన్నారు. హాస్టల్స్ కు సన్న రకం బియ్యం సరఫరా చేస్తున్నామని, ఇందులో అధికంగా నూక వస్తుందని ఫిర్యాదులు ఉన్నాయని, వీటిని పరిశీలించి కలెక్టర్లు నాణ్యమైన బియ్యం, విద్యాసంస్థలకు చేరేలా చూడాలని మంత్రి ఆదేశించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ, నిజామాబాద్ జిల్లాలో ప్రజాపాలన సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం 3.20 కుటుంబాలు దరఖాస్తులు చేసుకున్నాయని మంత్రి దృష్టికి తెచ్చారు. తదనుగుణంగా ఇప్పటికే జిల్లాలో 680 మంది సర్వేయర్లను ఏర్పాటు చేసి, 5800 కుటుంబాల వివరాలను సర్వే ద్వారా సేకరించడం పూర్తయ్యిందని వివరించారు. పైలెట్ ప్రాజెక్ట్ కింద జిల్లాలోని జక్రాన్పల్లి మండలం మాదాపూర్, ఆర్మూర్ మున్సిపాలిటీలో ఒక వార్డులో ప్రయోగాత్మకంగా సర్వే కూడా జరిగిందని తెలిపారు. ప్రస్తుతం నగరపాలక సంస్థ పరిధిలో సర్వేయర్లను అదనంగా నియమించి, నిర్దిష్ట గడువులోపు ఇందిరమ్మ ఇళ్ల సర్వే పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని, సర్వే ప్రక్రియను పకడ్బందీగా పర్యవేక్షిస్తున్నామని అన్నారు. కాగా, మొబైల్ యాప్ లో ఫోటోలను పీడీఎఫ్ మోడ్ లో అప్లోడ్ చేయడానికి కొంత ఎక్కువ సమయం పడుతున్నందున, దానిని జె.పీ.ఈ.జీ మోడ్ లో మార్చితే బాగుంటుందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించగా, ఈ మేరకు మొబైల్ ఆప్ అప్లికేషన్లో మార్పులు చేయిస్తామని మంత్రి పొంగులేటి సానుకూలంగా స్పందించారు. గ్రూప్ -2 పరీక్షల నిర్వహణ ఏర్పాట్ల గురించి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ బుర్ర వెంకటేశం మాట్లాడుతూ, ఈసారి అభ్యర్థులకు ప్రత్యేకంగా ఓఎంఆర్ షీట్ అందించడం జరుగుతుందని అన్నారు. గ్రూప్ 2 పరీక్షల నిర్వహణ సంబంధించి చేసిన ఏర్పాట్లను, పాటించాల్సిన నియమాలను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రతి పరీక్ష చాలా కీలకమని, ఎక్కడ ఎటువంటి చిన్న పొరపాటు జరగకుండా పకడ్బందీగా పరీక్షను నిర్వహించాలని చైర్మన్ కలెక్టర్లను కోరారు. ప్రతి అభ్యర్థికి ఓఎంఆర్ షీట్ ప్రత్యేకంగా ఉన్నందున పరీక్ష హాల్ లో అభ్యర్థి రాకపోయినా అతని స్థానంలో ఓఎంఆర్ షీట్ ప్రశ్నాపత్రం అలాగే పెట్టాలని, ఒకరి ఓఎంఆర్ షీట్ మరొకరికి ఇవ్వడానికి వీలు లేదని, పరీక్షా కేంద్రాలకు అభ్యర్థులు సకాలంలో చేరుకునేలా అవగాహన కల్పించాలని అన్నారు.పరీక్షా ఏర్పాట్లపై కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వివరిస్తూ, ఈ నెల 15, 16 తేదీలలో జరిగే గ్రూప్ -2 పరీక్షలను ప్రశాంత వాతావరణంలో, సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని తెలిపారు. జిల్లాలో మొత్తం 19854 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని, 63 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు.

# తండాలు, గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి...

**ప్రతి గ్రామంలో పక్కా రహదారులు, డ్రైన్లు నిర్మించి తీరుతాం...**
**మౌలిక వసతులపై అధికారులు దృష్టి సారించాలి..**
**కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ....**
**రూ.1.60 కోట్ల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన.**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / సుజాతనగర్ / డిసెంబర్ 11 /అక్షరం న్యూస్: -**
సుజాతనగర్ మండలం లోని తండాలు, గ్రామాల అభివృద్ధిపై ప్రేత్యేక దృష్టి సారించి ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని, పక్క రహదారులు, డ్రైన్లు, గ్రామాల మధ్య అనుసంధాన రహదారులు అనతికాలంలోనే పూర్తి చేసి రవాణా వ్యవస్థను అభివృద్ధి చేస్తామని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. మండలంలోని సర్వారం, నర్సింహాసాగర్, కొత్త అంజనాపురం, బేతంపూడి, సింగభూపాలెం పంచాయతీ పరిధిలో రూ.1.60కోట్ల అభివృద్ధి పనులకు బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన శంకుస్థాపన సభల్లో కూనంనేని మాట్లాడుతూ గతపాలకుల నిర్లక్ష్యానికి గురైన గ్రామాలను గుర్తించి ఆ గ్రామాలకు కావాల్సిన రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్, త్రాగునీరు వంటి కనీస మౌలిక వసతులు కల్పించేందుకు శాక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నానని, ప్రజలకు కావాల్సిన మౌలిక వసతులపై సర్వ్ నిర్వహించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలనీ అధికారులకు సూచించారు. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను అధికారులు నిత్యం పర్యవేక్షించాలని, నాణ్యతతో నిర్మాణాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని, లోపాలను గుర్తిస్తే తక్షణమే ఫిర్యాదు చేయాలని ప్రజలకు సూచించారు. పనులు త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి



తేవాలని ఆదేశించారు, నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మండల టిపిసిసి సభ్యులు నాగ సీతారాములు సిపిఐ మండల కార్యదర్శి భూక్యా దస్రు, జిల్లా సమితి సభ్యులు కొమారి హన్మంతరావు, జక్కుల రాములు, చిరుమామిళ్ల వెంకటేశ్వరరావు ఎమ్మార్వో శిరీష, ఎంపిడివో భారతి, ఏవో నర్మదా, ఆర్ డబ్ల్యూ ఎస్ ఏఈ నిలోఫర్, పి ఆర్ డి ఈ సత్యనారాయణ, ఏ ఈ శివలాల్, విద్యుత్ ఏ ఈ కిషన్, సిపిఐ నాయకులు పొదిల శ్రీను వీర్ల మల్లేష్, బొడ్డు కేశవరావు దుర్గ, కుమారి కృష్ణ, మేకల వెంకటేష్, తేజ, ఎట్టి వెంకటేష్, మాన్యా నాయక్, భాగం కృష్ణ, హత్తిరాం, రఫి కాంగ్రెస్ సిపిఐ నాయకులు ప్రజాసంఘాల బాధ్యులు అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

### రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్





**రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ డిసెంబర్ 11 / అక్షరం న్యూస్ :**
మహిళాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. బుధవారం రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని మైలార్ దేవ్‌పల్లి డివిజన్ లో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళా సంఘ సభ్యులకు రూ.8 లక్షలతో 10 కుట్టు మిషన్ లతో జీహెచ్ ఎంసీ ఆధ్వర్యంలో మంజూరు అయిన స్టిచ్చింగ్ సెంటర్ ను ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నైపుణ్యం ఉన్న ఆర్థిక పరిస్థితులు సహకరించగా ఇంటికే పరిమితమైన మహిళలకు అవకాశాలు అందించే విధంగా వారిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలనే ప్రభుత్వ చర్యలు చేపట్టిందన్నారు. మహిళలకు స్వయం ఉపాధికి బాటలు వేయడంతో పాటు వారి ఆర్థిక అభివృద్ధికి పక్కా ప్రణాళికలతో ముందుకు సాగుతుందన్నారు. మహిళలు వివిధ వ్యాపారాలు చేసుకునేందుకు వీలుగా యూనిట్లు మంజూరు చేస్తుందన్నారు. ఈ సదవకాశాన్ని అందరూ మహిళలు ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ డీసీ రవికుమార్, డివిజన్ అధ్యక్షుడు ధనుంజయ్, మహిళ అధ్యక్షురాలు వజ్రమ్మ, స్థానిక నాయకులు సరికొండ వెంకటేష్, కాశిగారి యాదగిరి, కె. లక్ష్మారెడ్డి , బాస శ్రీనివాస్, ఈశ్వర్, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ జన్మదిన వేడుకలు

**-జన్మదిన వేడుకలకు భారీగా తరలివచ్చిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు**



**సంగారెడ్డి / జహీరాబాద్ / డిసెంబర్ 11 /అక్షరం న్యూస్**
జహీరాబాద్ జనహృదయనేత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ప్రియతమ నాయకులు, తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి జన్మదిన వేడుకలు జహీరాబాద్ పట్టణంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. జహీరాబాద్ పట్టణంలోని లైఫ్ స్టైల్ కాంప్లెక్స్ ముందు నాయకుల, కార్యకర్తల అభిమానుల మధ్య రాష్ట్ర యన్ గిరిధర్‌రెడ్డి జన్మదిన సందర్భంగా కేక్‌ను కట్ చేశారు. అనంతరం అక్కడి నుంచి మండల పరిషత్ కార్యాలయం వద్ద గల ( సెట్విన్ భవనం)కు నాయకులు కార్యకర్తలు అభిమానుల మధ్య భారీ ర్యాలీగా వెళ్లి సెట్విన్ కార్యాలయం వద్ద జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. తన జన్మదిన సందర్భంగా ఆదరాభిమానాలతో తన పుట్టినరోజు వేడుకలకు హాజరైన ప్రతి ఒక్క నాయకునికి కార్యకర్తలకు అభిమానులకు సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా సెట్విన్ చైర్మన్ జన్మదినాన్ని పురస్కరించుకుని అభిమానులు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి రక్తదానం చేశారు. ఇట్టి కార్యక్రమంలో జహీరాబాద్ పార్లమెంట్ సీనియర్ నాయకులు డా??సిద్దం.ఉజ్వల్‌రెడ్డి మరియు మాజీ మున్సిపల్ చైర్మన్,నియోజకవర్గ ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మాజీ జెడ్పీటీసీలు,మాజీ యం.పి.పిలు,మాజీ సర్పంచ్ లు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలిలి

**సంగారెడ్డి / జహీరాబాద్/ కోహీర్ / డిసెంబర్ 11 / అక్షరం న్యూస్**



పంటను కొందరు వ్యక్తులు నష్టపరిచారని కోహీర్ మండలం మనియార్ పల్లి గ్రామానికి చెందిన సాలే అంజయ్య వాపోయారు. ఘటనపై ఆయన జహీరాబాద్ సిఐ కి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అనంతరం బాధితుడు మాట్లాడుతూ వ్యవసాయం పొలం వద్ద డ్రిప్పు పరికరాలతో పాటు కంది పంటను కొందరు వ్యక్తులు నష్టం చేశారని అన్నారు. వారిపై చర్యలు తీసుకోవాలని బాధితుడు కోరారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కూనంనేని





**పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు....**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / చుంచుపల్లి / డిసెంబర్ 11 /అక్షరం న్యూస్: - చుంచుపల్లి మండలంలోని సర్వారం గ్రామ పంచాయతీ పరిధిలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ భుక్యా రాంబాబు, సర్వారం మాజీ సర్పంచ్ లు మాళోత్ శారద, మాన్ సింగ్ సిపిఐ మండల కార్యదర్శి భూక్యా దస్రు, జక్కుల రాములు, భద్రంగి, రమేష్, కోటి మరియు అధికారులు, , కాంగ్రెస్, సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భూగర్భ జలాలను కాపాడుకోవాలి



రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ డిసెంబర్ 11 / అక్షరం న్యూస్ : భూగర్భ జలాలను మనం కాపాడుకుంటే భవిష్యత్తులో నీటి సమస్యలు రావని నాదీమ్ వెల్లడించారు. బుధవారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పీ అండ్ టీ కాలనీలో జలమండలి వర్క్ ఇన్ స్పెక్టర్ ఇంట్లో ఇంకుడు గుంతలను ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా నదీమ్ మాట్లాడుతూ.. భవిష్యత్తులో భూగర్భ జలాలు ఇంకిపోకుండా ఉండాలంటే ఇంకుడు గుంతలను తప్పకుండా వేయించాలన్నారు. ప్రస్తుతం చెన్నై నగరం కూడా ఇలాంటి స్థితినే అనుభవిస్తోందన్నారు. భూగర్భ జలాలు అడుగంటిపోకుండా ముందుచూపుతో ఉండాలని సూచించారు. భూగర్భ జలాలను మనం కాపాడుకుంటే మును ముందు ఇలాంటి దయనీయ పరిస్థితి రాకుండా ఉంటుందన్నారు.

## కుటుంబ సమస్యలు ఇంట్లో పరిష్కరించుకోవాలి

### వనంపల్లి జైపాల్ రెడ్డి



**రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ డిసెంబర్ 11 / అక్షరం న్యూస్ :**
కుటుంబ సమస్యలను ఇంట్లోనే పరిష్కరించుకోవాలని, జర్నలిస్టులపై సినీనటుడు దాడి చేయడం హేయమని ఏఐటియుసి రాష్ట్ర మున్సిపల్ సంఘం కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి అన్నారు. జల్‌పల్లిలోని మోహన్ బాబు వివాదం చెలరేగడంతో జర్నలిస్టులపై మోహన్ బాబు దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిత్యం ప్రజల్లో ఉండే వారు వారి కుటుంబ విషయాలను సున్నతంగా పరిష్కరించుకోవాలన్నారు. అడిగినందుకు దాడులు చేయడం దారుణమని వివరించారు. జర్నలిస్టులు వివరణ అడిగితే చెప్పడం ఇష్టం లేకుంటే మౌనంగా వెళ్లిపోవాలి అంతే కానీ వారిపై రౌడీయిజం ప్రదర్శించడం ఏంటన్నారు. దాడి చేయడంతో జర్నలిస్టు రంజిత్ కు తీవ్రంగా గాయాలు కావడం దురదృష్టకరమన్నారు. వెంటనే జర్నలిస్టులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని, రంజిత్ హాస్పిటల్ ఖర్చు పూర్తిగా మోహన్ బాబు భరించాలని, నష్టపరిహారం కూడా కట్టించాలని డిమాండ్ చేశారు.

## ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన పీఆర్సీ, డీఏలను వెంటనే చెల్లించాలి

**- తెలంగాణ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కే.హన్మంతరావు**



**రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ డిసెంబర్ 11 / అక్షరం న్యూస్ :**
ప్రభుత్వం ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన పీఆర్సీ, డీఏల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కే.హన్మంతరావు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ టీపీయూఎస్ ఆధ్వర్యంలో ఈ నెల 17 న ఇందిరాపార్క్, హైదరాబాద్ వద్ద ధర్మాగ్రహ దీక్ష చేపడుతున్నట్లు ఆయన వివరించారు. ఈ మేరకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల, రాజేంద్రనగర్ లో ధర్మాగ్రహ దీక్షకు సంబంధించిన వాల్ పోస్టర్లను రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కోట్ల కాశీరావు, రాజేంద్రనగర్ మండల అధ్యక్షులు మదగని బాలకృష్ణతో కలిసి సంఘం సభ్యులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల టీపీయూఎస్ సభ్యులు శివ, విజయ్, విద్యావతి తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ దేవాలయానికి దారిని వదలడం సంతోషకరం

**- గోల్కొండ రాజు కుమార్, ఎడ్లకాడి సూర్యం**



రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ డిసెంబర్ 11 / అక్షరం న్యూస్ : రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ప్రేమావతి పేట్ నుంచి పోచమ్మ దేవాలయానికి వెళ్లేందుకు దారిని కల్పించడంలో చొరవ చూపిన బీఆర్ ఎస్ యువ నాయకులు కార్తీక్ రెడ్డి, రాజేంద్రనగర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డికి ప్రేమావతిపేట్ గ్రామం జై భీమ్ జై రామ్ సంఘం అధ్యక్షుడు గోల్కొండ రాజు కుమార్, ప్రధాన కార్యదర్శి ఎడ్లకాడి సూర్యం ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సంఘం భవనము నుంచి బంగారు పోచమ్మ దేవాలయంకు వెళ్లే దారి గతంలో ప్రహరీగోడ నిర్మించే సమయంలో గత వైస్ చాన్సలర్‌తో ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్, తోకల శ్రీనివాస్ రెడ్డిలు ప్రయత్నాలు చేశారని గుర్తు చేశారు. చివరకు వీసీతో చర్చించి పరిష్కార దిశగా మాట్లాడి 4 ఫీట్ల గేట్ ఏర్పాటు చేశారన్నారు. ఈ మేరకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు నాయకులు మల్లేష్ యాదవ్,సురేష్ ముదిరాజ్,మాజీ సర్పంచ్ విజయకుమార్, బిఆర్ఎస్ నాయకులు కోలన్ సుభాష్ రెడ్డి, ధర్మారెడ్డి, అక్కెం రఘు యాదవ్, రాము యాదవ్ లు రాజేంద్రనగర్ సర్కిల్ కు చెందిన వివిధ పార్టీల నాయకులు, కుల సంఘాల నాయకులు పాల్గొని సమస్య పరిష్కారానికి కృషి చేశారని గుర్తు చేశారు.

## బస్టాపుల ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి



రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ డిసెంబర్ 11 / అక్షరం న్యూస్ : రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అత్తాపూర్ డివిజన్ లో పిల్లర్ నెంబర్ 143 వద్ద అడ్డగోలుగా బస్టాపులలో ఆపుతుండటంతో బస్సులు నిలుపకపోవడంతో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని అత్తాపూర్ డివిజన్ బీజేపీ ప్రధానకార్యదర్శి సాయి యాదవ్ అన్నారు. ఈ ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పిల్లర్ నెంబర్ 143 వద్ద నిలిపే ఆటోలతో బస్ స్టాప్ లో ఆపుతున్నారన్నారు. దీంతో బస్సులు ఆపకుండా అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని ఆరోపించారు. నిత్యం రద్దీగా ఉండే జాతీయ రహదారి 7 రాజేంద్రనగర్ అత్తాపూర్ చౌరస్తా పిల్లర్ నెంబర్ 143 వద్ద ఇప్పటికే చాలాసార్లు ప్రమాదాలు జరిగాయన్నారు. ఆటోవాలాలు డ్రైవర్లు వ్యవహరించడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని, తోపుడు బండ్లపై పళ్ళు అమ్ముకునే వ్యాపారులు మొండిగా వ్యవహరిస్తూ రోడ్డు పక్కనే బండ్లను ఆపడంతో కొనుగోలుదారులు, వాహనాలు రోడ్డుపైనే ఆపడం వలన అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయని అన్నారు. ఈ ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ పోలీసులు, మున్సిపల్ సిబ్బంది చర్యలు తీసుకోవాలని కోరారు.

## నిరుపయోగంగా ఫాగింగ్ మిషన్

**నిద్రమబ్బు వీడి ఫాగింగ్ చేపట్టాలని కోరిన అందె లక్ష్మణ్ రావు**



**రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ డిసెంబర్ 11 / అక్షరం న్యూస్ :**
మణికొండ మున్సిపాలిటీ పరిధిలో దోమల నివారణలో అధికారులు చొరవ చూపాలని ది సిటీజన్స్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడు అందె లక్ష్మణ్ రావు అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని మణికొండ, పుప్పాలగూడ, నెక్నంపూర్ లలో దోమలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానికంగా పిల్లలు, వృద్ధులు దోమల బెడదతో అనారోగ్యాలకు గురవుతున్నట్లు వెల్లడించారు. అయినా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. ప్రజల సొమ్ముతో కొనుగోలు చేసిన ఫాగింగ్ మెషిన్, ఫాగర్ యంత్రాన్ని ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ తుప్పు పట్టిపోయిందన్నారు. ఈ యంత్రాన్ని వాడుకోవడంలో అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నట్లు వివరించారు. ఇప్పటికైనా అధికారులు నిద్రను వీడి ఈ యంత్రాన్ని సంబంధిత అధికారులు వినియోగించి దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని వివరించారు.

## అయ్యప్ప స్వామి మహా పడిపూజకు హాజరు కావాలని ఎమ్మెల్యేకు ఆహ్వానం





**రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ డిసెంబర్ 11 / అక్షరం న్యూస్ :**
ఈ నెల 14 వ తేదీన నార్సింగిలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ నిర్వహిస్తున్నట్టు జల్లి వెంకటేష్ గురుస్వామి తెలిపారు. ఈ మేరకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ లకు ఆహ్వాన పత్రికను అందజేశారు.

## మీడియాపై దాడి పిరికిపంద చర్య.

**ఏ ఎన్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి.**



**ములుగు/నూగూరు వెంకటాపురం/డిసెంబర్ 11/ అక్షరం న్యూస్:-**
విలక్షణ సినీ నటుడు మోహన్ బాబు మీడియా ప్రతినిధులపై దాడి చేయడం రాజ్యాంగ విరుద్ధం అని ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహామూర్తి అన్నారు.మీడియా ప్రతిని దులపై జరిగిన దాడిని ఆయన తీవ్రంగా ఖండిం చారు.దేశంలో మీడియా సంస్థలు ప్రతినిధుల పైన దాడులు రోజురోజుకు తీవ్రం అవుతున్నా యని ఆవేదన చెందారు.మీడియా పైన జరిగిన దాడిని పౌరుల భావ ప్రకటన స్వేచ్ఛ పైన జరిగిన దాడిగా ఆయన అభివర్ణించారు.మీడియా పై ఆధారపడి అంచలంచలుగా ఎదిగిన సినీ నటు డు మోహన్ బాబు దాడి చేయడం హేయమైనా చర్యగా అభివర్ణించారు.ఆదివాసీ నవని ర్మాణ సేన మీడియా ప్రతినిధులకు అండగా ఉంటుం దని పేర్కొన్నారు.దీన్ని ప్రతి పౌరుడు ఖండిం చాలని ప్రజలను కోరినారు.ప్రజలకు పాలకులకు వారధిగా ఉండే మీడియాకు భద్రత కల్పించా ల్సిన అవసరం పాలకులపై ఉందని అన్నారు.

# ప్రజల మనిషి ఏగొలపు మల్లన్న కు జోహార్లు

## మల్లయ్య ఆశయాలను కొనసాగిద్దాం. బూటకపు ఎన్కౌంటర్లను ముక్తకంఠంతో ఖండిద్దాం.. రాణాపూర్ గ్రామంలో సంస్మరణ సభ లో వక్తలు.తరలివచ్చిన ప్రజలు, ప్రజా సంఘాల నాయకులు



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) డిసెంబర్ 11 అక్షరం న్యూస్:** ములుగు జిల్లా ఏటూరునాగారం చెల్పక కొలకమ్మ వాగు వద్ద ఆపరేషన్ కగార్ లో భాగంగా బూటకపు ఎన్ కౌంటర్ లో అమరుడైన ఏగొలపు మల్లయ్య ఏ మధు, కమలాకర్ సంస్మరణ సభ స్వగ్రామం పెద్దపల్లి జిల్లా ఉమ్మడి కమాన్ పూర్ మండలం పాలకుర్తి ప్రస్తుత మండలం రాణాపూర్ లో బుధవారం జరిగింది. ఈ సభ కు అమరుల బంధుమిత్రుల సంఘం నాయకురాలు సత్య అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, అమరుల బంధుమిత్రుల సంఘం రాష్ట్ర నాయకులు శాంతక్క భవాని పౌరహక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాధన కుమారస్వామి లు మాట్లాడుతూ వేలాది అటవీ, ఖనిజా సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయని అన్నారు.మంత్రులు, ఎమ్మెల్యే అక్రమ%శీ%గా వేలకోట్లు రూపాయలు కూడబెట్టుకున్నారని వారిని ఏమి చేయని ప్రభుత్వాలు కానీ ప్రజల కోసం పనిచేస్తున్న నిజమైన విప్లవకారులను బూటకపు ఎన్ కౌంటర్ ల పేరుతో చంపుతున్నారని ఆరోపించారు.మధ్యప్రదేశ్,మహారాష్ట్ర, చట్టిస్ ఘడ్, జార?ండ్ నుండి పశ్చిమ బెంగాల్ వరుకు విస్తరించి ఉన్న దండకారణ్యంలో లక్షల విలువైన బ్యాక్సైట్, మాంగనీస్, కోల్ ఖనిజా సంపదను జిందాల్, ఆధాని, టాటా,వేదాంత కంపెనీ లకు కట్టబెట్టి కోట్ల రూపాయలు దండుకోవడానికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని అన్నారు.ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఆదివాసీలను హననం చేసే ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలని, దండకారణ్యంలో సైనిక క్యాంపులను ఎత్తివేయాలని, గ్రామ సభ తీర్మాణాల ప్రకారం అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని,అటవీ హక్కు చట్టాలను,రాజ్యాంగంలోని 5,6 షెడ్యూల్ లను అమలుపరుచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.అలాగే తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఏడో హామీ గా ప్రజాస్వామ్య పరిరక్షణ, స్వేచ్ఛ ను కల్పిస్తామని అధికారంలోకి వచ్చిన తర్వాత దామర తోగు, రఘునాథ పాలెం మొదలు ఏటూరునాగారం - చెల్పక ఎన్ కౌంటర్ వరకు 16 మంది విప్లవకారులని పట్టుకొని కాల్చిచంపిందని ఆరోపించారు. ఏటూరునాగారం లో జరిగిన బూటకపు ఎన్ కౌంటర్ పై హైకోర్ట్ సిట్టింగ్ జడ్జ్ చే న్యాయ విచారణ జరిపించి నిజాలను ప్రజల ముందు




ఉంచాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మల్లన్న సహచరి మీనా, అన్నలు ఏగొలపు రాజన్న, లక్షమయ్య, శ్రీనివాస్, చెల్లెలు స్వరూప, కనుక లక్ష్మి సామాజిక ఉద్యమ నాయకులు ఎరుకల రాజన్నవిరసం ఉమ్మడి జిల్లా కన్వీనర్ బాలసాని రాజయ్యపోరాహక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీపతి రాజగోపాల్రైతు సంఘం నాయకులు ముడిమడుగుల మల్లన్న జేఏసీ నాయకులు పొన్నం రాయమల్లన్న తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ గుమ్మడి కొమురయ్య, కో కన్వీనర్ గాండ్ల మల్లేశం గ్రామస్తులు ఎమ్మార్పీఎస్ నాయకులు కొండ్ర శంకర్, మాజీ ఉప సర్పంచ్ బాలగోని కుమార్, మాజీ సర్పంచ్ ఆవిడేపు శ్రీనివాస్,కాదాసి తిరుపతి,పెండ్లి మల్లన్న, భయ్యాపు ప్రభాకర్ రెడ్డి, పడాల రమేష్ మోకు దెబ్బ నాయకులు,నంది నరేష్,దుర్సెటి సాయిలు, అమరగోని సతీష్,మేడగొని రాజయ్య ఏగొలపు శివ, వీరగోని రవి వివిధ ప్రజా సంఘాల నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని నివాళులు అర్పించారు.

# నేడే ఐక్య క్రిస్మస్ సంబరాలు..

## విజయవంతం చేయాలని క్రైస్తవులకు పిలుపునిచ్చిన...



ఏఐసీసీ రాష్ట్ర అధ్యక్షులు రెవ పి ఏనోష్ కుమార్

**ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 11 (అక్షరంన్యూస్)**
కల్లూరు: లోకరక్షకుడైన యేసుక్రీస్తు పుట్టినరోజును పురస్కరించుకొని ముందస్తుగా క్రైస్తవులందరూ ఐక్యంగా జరుపుకొనే ఐక్య క్రిస్మస్ సంబరాలు మండల కేంద్రంలోని లక్కినేని వారి ఆవరణంలో నిర్వహించడం జరుగుతుందని ఏఐసీసీ రాష్ట్ర అధ్యక్షులు రెవరెండ్ పి ఏనుష్ కుమార్ తెలిపారు. గురువారం సాయంత్రం 6 గంటల నుండి నిర్వహించే కార్యక్రమంలో క్రిస్మస్ గీతాలాపన, క్యాండిల్ లైట్ సర్వీస్, చిన్నారుల ఆధ్యాత్మిక సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించబడుతుందని తెలిపారు.ముఖ్య వాక్యోపదేశకులుగా రాజా ఫేయిత్ మినిస్ట్రీస్ హైదరాబాద్ డైరెక్టర్ పాస్టర్ రాజా హేబెల్ ప్రసంగిస్తారని కావున సకాలంలో క్రైస్తవులు, క్రైస్తవేతరులు, భక్తులు పాల్గొని దైవాశీస్సులు పొందాలని కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా అమ్మ ఫౌండేషన్ చైర్మన్ శ్రీమతి నందిని విక్రమార్క, ముఖ్య అతిథులుగా తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ హౌసింగ్ సమాచార శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ, చేనేత శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్ట రాగమయి దయానంద్, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామిరెడ్డి మరియు ఏఐసీసీ అసోసియేషన్ ఇండిపెండెంట్ క్రిస్టియన్ కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్నాశి బాలరాజు, మీడియా సెల్ జిల్లా అధ్యక్షుడు దాసరి డేవిడ్ రాజు, మండల అధ్యక్షులు తేళ్ళ ఎబినేజర్, ఉపాధ్యక్షులు దయాకర్, సెక్రెటరీ జాన్ పరంజ్యోతి, కోశాధికారి మహేష్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ జీవన్ కుమార్ ,రాజశేఖర్, సుందర్ రాజు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొంటారని తెలిపారు.

# నవ వధూవరులను ఆశీర్వదించిన అంజన్

**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ డిసెంబర్ 11.**



నవ వధూవరులను అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఘన పురపు అంజయ్య సుభాషిని దంపతులు ఆశీర్వదించారు. పట్టణంలోని ఏబి గార్డెన్ ఫంక్షన్ హాల్ లో బుధవారం వివా హం జరుగుతున్నఎడ్ల శ్రీనివాస్ అమృతల పెద్ద కుమార్తెచి,, ల,,సౌ,, విహారి కలిచి,,లితరుణ్ సాయిలి వివాహానికి హాజరై అంజన్న దంపతులు వారి ఇరువురిని ఆశీర్వదించారు. వారి వెంట వారి కుమారుడు డాక్టర్ అరవింద్ వారితోపాటు ఐ ఎన్ టి యు సి టౌన్ అధ్యక్షులుమాందాటి శ్రీనివాస్ ,యాకయ్య, వీరన్న ,తదితరులు ఉన్నారు.

# అయ్యప్ప స్వామి దివ్య పడిపూజ మహోత్సవం

## అయ్యప్ప శరణు ఘోషతో మార్మోగిన కోమట్లగూడెం



**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ డిసెంబర్ 11(అక్షరం న్యూస్)**
స్వామి యే శరణమయ్యప్ప హరి హరి వాసనే శరణమయ్యప్ప అంటూ అయ్యప్ప స్వాముల శరణం ఘోషతో గంగారం మండలం లోని కోమట్ల గూడెం గ్రామంలో మార్మోగింది శ్రీ కోదండ రామలయ దేవస్థాన ఆలయ ఛైర్మన్ సైప సురేష్ వైఎస్ ఛైర్మన్ ప్రతాపాని శ్రీ కాంత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటు వంటి మహాపడిపూజ కార్యక్రమానికి అయ్యప్ప స్వాములు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అయ్యప్ప ఆశీస్సులు పోందారు అనంతరం మహాఅన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో వేదపండితులు శ్రీ దేవేష్ మిశ్రా అనిల్ మహేంద్ర లతో గురు స్వామి ములతో ప్రత్యేకమైన మండపం ఏర్పాటు చేసి సర్వంగా సుందరంగా రంగురంగుల పువ్వులతో అలంకరించారు అయ్యప్ప చిత్ర పటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు శ్రీ అయ్యప్ప స్వామి విగ్రహాన్ని నికి పాలాభిషేకం నేయ్యాభిషేకం నిర్వహించారు భజన పాటలతో అక్కడి ప్రాంగణం స్వామి వారి నామస్మరణ తోమారు మోగింది అయ్యప్ప స్వాములు కోమట్లగూడెం భక్తులను ఆకట్టుకుంది భక్తులు కార్య (కమానికి హాజరైతీర్ధ ప్రసాదాలు స్వీకరించారు ఈకార్యక్రమంలో వివిధ గ్రామాల అయ్యప్ప స్వాములు కన్య స్వాములు భక్తులు మహిళలు పాల్గొన్నారు

# హైదరాబాద్ లో బై కానీ శ్రీనివాస్ యాదవ్ కూతురు వివాహ వేడుకలో పాల్గొన్న... డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబుయాదవ్

**ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 11 (అక్షరంన్యూస్)**



అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మహబూబ్ నగర్ జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార యూనియన్ అధ్యక్షులు, బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బై కాని శ్రీనివాస్ యాదవ్ - రాధా దంపతుల కూతురు నిషిత శ్రీనివాస్ - కేబి శ్రేయస్ ల వివాహ వేడుకలో డిసిసిబి డైరెక్టర్, అఖిల భారత యాదవ మహాసభ ఖమ్మం జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ పాల్గొని నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. బుధవారం ఉదయం హైదరాబాదులో పరిణయం ఫంక్షన్ హాల్ లో జరిగిన వివాహానంతరం పలువురు యాదవ రాష్ట్ర నాయకులు పార్టీ రాష్ట్ర నాయకులతోపాటు మాజీ మంత్రివర్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన యాదవుల సమావేశంలో ఈ ప్రభుత్వంలో యాదవులకు జరిగిన అన్యాయం గురించి, తదుపరి తీసుకుపోయే చర్యల గురించి మాట్లాడుకున్నారని తెలిసింది. యాదవులంతా ఐక్యంగా లేకపోతే ఇలాంటి పరిస్థితులు ఎదురవుతాయని, ఇకనైనా మన హక్కుల గురించి పోరాడాల్సిన అవసరం ఉందని తెలిసింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా నుండిజిల్లా కాంగ్రెస్ నాయకులు ఎస్.కె ఫతేమహమ్మద్,తెలుగుదేశం పార్టీ నాయకులు తోటకూరి శివయ్య, డిసిసిబి డైరెక్టర్ జనగాం కోటేశ్వరరావు మరియు తదితర యాదవ ప్రముఖులు పాల్గొన్నారుమాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,అఖిల భారత యాదవ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్. లక్ష్మణ్ యాదవ్, పోలెబోయిన నర్సయ్య, గొర్రెల పెంపకం దారుల సహకార యూనియన్ అధ్యక్షులు, మెదక్ -మలిశెట్టి. బాపు,వరంగల్ -బొజ్జ రవీందర్ యాదవ్,రంగారెడ్డి -సదానందం,కరీంనగర్ -ఓదెలు, వెంకటనరసయ్య యాదవ్ గుంటి శ్రీను, శతకోటీ రవి,తొడేటి లింగరాజు పాల్గొన్నారు.

# మోహన్ బాబు పై క్రిమినల్ కేసు నమోదు చేయాలి..

## -చట్టపరమైన చర్యలు తీసుకోవాలి..



**ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 11 (అక్షరంన్యూస్)**
వైరా నియోజకవర్గ కేంద్రంలో హైదరాబాదులో సినీ నటుడు మోహన్ బాబు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులపై దాడి చేయడాన్ని ఖండిస్తూ తాసిల్దార్ కార్యాలయం వద్ద బుధవారం జర్నలిస్టులు నిరసన తెలిపారు ఈ సందర్భంగా మోహన్ బాబు పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని పోలీస్ స్టేషన్లో జర్నలిస్టులు ఫిర్యాదు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న మీడియా ప్రతినిధులపై దాడి చేయటం హేయమైన చర్యని అన్నారు మోహన్ బాబు పై క్రిమినల్ కేసు నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ఏపూరి రాజారావు ఎక్కిరాల శ్రీనివాసరావు పులి కృష్ణార్జునరావు సూతకాని ప్రేమ్ చంద్ దాసరి శ్రీనివాసరావు సూతకాని శ్రీకాంత్, షేక్ అతావుల్లా మహేష్ ప్రశాంత్ గొల్లమందల విజయ్, షేక్ రఫీ సత్తనపల్లి నరసింహ ఆత్మకూరు శేషగిరి చారి ఇజ్జగాని మురళీకృష్ణ పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# సీఎం కప్ పోటీల్లో విజేతలుగా పెద్ద మునగాల టీమ్ సభ్యులను అభిమనందించిన...

## - జిల్లా కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ పరికపల్లి శ్రీను



**ఖమ్మం/ వైరా డిసెంబర్ 11 (అక్షరంన్యూస్)**
కొణిజర్ల మండలంలో జరిగిన మండల స్థాయి వాలీ బాల్ సీఎం కప్ పోటీల్లో విజేతలుగా పెద్ద మునగాల టీమ్ సభ్యులను అభిమనందించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ పరికపల్లి శ్రీను. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించాలని పుట్టిన గ్రామానికి తల్లి తండ్రులకు పేరు తీసుకు రావాలని వాళ్ళను ప్రోత్స హించడానికి అండగా ఉంటామని మా గ్రామానికి మండల స్థాయి సీఎం కప్ రావడం చాలా సంతోషంగా వుందని మా గ్రామానికి చెందిన ఉప్పతల గోపి జిల్లా స్థాయి ఎంపిక అయ్యాడు గోపి కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీమ్ సభ్యులు దాసరి వీరబాబు, సోల శ్రీను, బుమా శ్రీను, ఉపేందర్, వెంకన్న, చిలుకూరు వెంకట నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులకు ఇళ్ల స్థలాలు వెంటనే ఇవ్వాలి



**ఖమ్మం/ వైరా డిసెంబర్ 11 (అక్షరంన్యూస్)**
తెలంగాణ ఉద్యమకారులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా ఇళ్ల స్థలాలను వెంటనే ఇవ్వాలని ఇల్లు కట్టుకోటానికి 10 లక్షల రూపాయలు మంజూరు చేయాలని అలాగే ఉద్యమకారులకు 25000 పెన్షన్ ప్రకటించాలని వారికి హెల్త్ కార్డులు ఉచిత బస్సు ట్రైన్ పాసులు కూడా మంజూరు చేయాలని రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ ఎం.వి కృష్ణారావు జిల్లా అధ్యక్షులు పసుపులేటి నాసరయ్య తెలిపారు. వైరా గాంధీ చౌక్ లో మాదినేని సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ నిజమైన ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించాలని వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఉద్యమకారులు పోరాటాలతోనే తెలంగాణ రాష్ట్రం వచ్చిందని వారు వివరించారు అనంతరం వైరా నియోజకవర్గ టి యు ఎఫ్ ఇన్చార్జిగా మాదినేని సత్యనారాయణ ను నియమించారు అనంతరం మండల పట్టణ కమిటీలను ప్రకటించారు. వైరా మండల అధ్యక్షులుగా దొంతు నరసింహారావు కార్యదర్శిగా చింతపల్లి జయరాజు భూక్య వెంకన్న వైరా పట్టణ అధ్యక్షులుగా కన్నెగంటి వెంకటేశ్వర్రావు ఉపాధ్యక్షులుగా పాశం శ్యామ్ కుమార్ నియమించారు ఈ కార్యక్రమంలో ఖాసీం మాదినేని వెంకటేశ్వరరావు బచ్చు రమణ కన్నెగంటి బిక్షం కీర్తి ధర్మారావు జడల వెంకటేశ్వర్లు మోదుగ ఆశీర్వాదం బుజ్జి బాబు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పాలనలో బందీ అయిన తెలంగాణ తల్లి

**– మాజీ (ఎంపీపీ) సుర్ణపాక సరోజన మండల అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు**





**మహబూబాబాద్ జిల్లా గంగారం డిసెంబర్ 11(అక్షరం న్యూస్)**

గంగారం మండలం లోని గత కేసీఆర్ కుట్రల పాలనలో తెలంగాణ తల్లి దొరల గడిలో తల్ల డిల్లిందని కాంగ్రెస్ అధికారం చేపట్టిన తర్వాత తెలంగాణ తల్లికి కొత్త రూపం తీసుకొచ్చుమని గంగారం మాజీ మండల ప్రజా పరిషత్ ప్రెసిడెంట్( ఎంపీపీ ) సువర్ణపాక సరోజన జగ్గారావు మండల అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. బహుజనులకు ప్రతిరూపంగా విగ్రహం తీసుకొచ్చుమని దీనిపై కొందరు రాద్ధాంతం చేయడం మానుకోవాలన్నారు బీఆర్ఎస్ సభ్యులు సభలోకి రాకుండా తమ తప్పులు ఎక్కడ బయటపడుతాయని నిరసన పేరుతో తప్పించుకున్నారని విమర్శించారు సభలోకి వచ్చి తెలంగాణ తల్లి విగ్రహం పై మాట్లాడితే వారికి గౌరవం ఉండేదని వారి పరువు వారే తీసుకుంటున్నారని దీనిని ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. గత ఏడాది జరిగిన ఎన్నికల్లో ప్రజలు బుద్ధిచెప్పిన వారిలో మార్పు రాకపోవడం వారి అహంకారికి పరాకాష్ట అని నాయకులు కార్యకర్తలు పేర్కొన్నారు

## మహిళా ఉద్యోగులకు కౌన్సిలింగ్



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) డిసెంబర్ 11 అక్షరం న్యూస్:**

సింగరేణి సంస్థ రామగుండం–3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలలో బదిలీ వర్కర్లు, జనరల్ మజ్దూర్లుగా విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగులు గనులు, విభాగాలలో వారికోసం గుర్తించబడిన హోదాలలో పనిచేస్తూ, పదోన్నతులు పొందేందుకు ఉన్నటువంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని రామగుండం–3 ఏరియా ఎస్వోటుజియం గుంజపడుగు రఘుపతి అన్నారు.రామగుండం–3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జి.యం. కార్యాలయంలోని వివిధ విభాగాల్లో బదిలీ వర్కర్లు, జనరల్ మజ్దూర్లుగా విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగులకు బుధవారం నాడు సంబంధిత కమిటీ ఆధ్వర్యంలో జి.యం. కార్యాలయం నందు కౌన్సెలింగ్ నిర్వహించారు. వారికి సర్ఫేస్ లో పని చేసేందుకు వీలుగా ఉన్నటువంటి 16 రకాల పోస్టుల గురించి క్షుణ్ణంగా తెలియజేసి, ఆ హోదాలలో ఉండే పని విధానాన్ని కూడా వివరించారు.ఈ కౌన్సిలింగ్ కు మొత్తం 16 మంది మహిళా బదిలీ వర్కర్లు, జనరల్ మజ్దూర్ ఉద్యోగులు హాజరయ్యారు. దీని ఆధారంగా మహిళా ఉద్యోగులు ఎంచుకున్న పోస్టులకు సంబంధించిన శిక్షణను అందించి, విధులకు పంపించడం జరుగుతుందని అన్నారు. కావున మహిళా ఉద్యోగులందరూ ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థిక ప్రయోజనంతో పాటు, భవిష్యత్తులో పదోన్నతులు పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఐఈ డిజియం కె.చంద్రశేఖర్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కృపానంద్ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ సభ్యత్వ నమోదు

**స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ పోటీ: జిల్లా కార్యదర్శి గుంటి వేణు**



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /డిసెంబర్ –11(అక్షరం న్యూస్ )**

రాబోవు స్థానిక సంస్థలు ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీ జెడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేస్తుందని సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలము పోతుగల్ గ్రామంలో సిపిఐ సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఏర్పాటులో కమ్యూనిస్టు పార్టీ పాత్ర దృష్టిలో పెట్టుకొని డిసెంబర్ 26 నుంచి సంవత్సర కాలం పాటు సభలు సమావేశాలు అమరులను స్మరించుకోవడం జరపాలని నిర్ణయించినట్లు తెలిపారు కమ్యూనిస్టు పార్టీ ప్రణాళిక కట్టుబడి ఆశయాలు లక్ష్యాలకు అనుగుణంగా ఉన్నటువంటి వారికి సభ్యత్వ నమోదు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు ఈ సమావేశంలో భూదన్న నర్సయ్య, రాజేందర్, శంకర్ బాలరాజు ఆనందు రాములు, అనిల్, గంగాధర్ బాలనర్సు తదితరులు పాల్గొన్నారు

## రాత్రి వేళలో తిరుగుతున్న ఆకతాయిలకు ఏసీపీ అడ్డుకట్ట



**పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 11 అక్షరం న్యూస్**

పెద్దపల్లి పట్టణంలో రాత్రి వేళలో తిరుగుతున్న ఆకతాయిలు యువకులకు అడ్డుకట్ట వేసే ఉద్దేశ్యంతో పట్టణంలో ఉన్న పాన్ షాప్ లను రాత్రి 10 గంటల లోపే మూసివేయాలని పాన్ షాప్ యాజమానులను పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ ఆదేశించారు అలాగే ఎలాంటి నిషేధిత మత్తు పదార్థాలు అమ్మడంకాని హుక్కా పాయింట్ లు నిర్వహించిన కఠిన చర్యలు తీసుకొబడునని పేర్కొన్నారు పెద్దపల్లి పట్టణంలో రాత్రి వేళలో ఆపరేషన్ చబూత్ర నిర్వహిస్తూ పట్టణంలో రాత్రి వేళలో తిరుగుతున్న ఆకతాయిలను పట్టుకొని కౌన్సెలింగ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపినారు రాత్రి సమయంలో ఎవరైనా పట్టుపడితే చర్యలు తప్పవని ఏసీపీ జి.కృష్ణ హెచ్చరించడం జరిగింది.

## సెకండ్ క్లాస్ స్పెషల్ జ్యూడీషియల్ మెజిస్ట్రేట్ నియామకం.



**సుల్తానాబాద్,( పెద్దపల్లి జిల్లా), డిసెంబరు 11, అక్షరం న్యూస్.**

సుల్తానాబాద్ కోర్టు సెకండ్ క్లాస్ స్పెషల్ జ్యూడీషియల్ మెజిస్ట్రేట్ గా సీనియర్ న్యాయవాది నేరెళ్ళ శంకరయ్య ను నియమిస్తూ పెద్దపల్లి జిల్లా జడ్జి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు బుధవారం సుల్తానాబాద్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్ సమక్షంలో శంకరయ్య పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జడ్జి గణేష్ తో కలిసి పలువురు న్యాయవాదులు శంకరయ్య ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పడాల శ్రీరాములు, కార్యదర్శి జోగుల రమేష్, ఏజీపీ దూడం ఆంజనేయులు తో పాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

# విద్యార్థులు శాస్త్రీయ దృక్పథంను పెంపొందించుకోవాలి

**తమ పిల్లలను సన్మార్గంలో పెట్టాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై కూడా ఉంది,**

**...... ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కె రఘోత్తం రెడ్డి**

**ఎన్.టి.పి.సిలో అట్టహాసంగా ప్రారంభమైన మూడు రోజుల వైజ్ఞానిక ప్రదర్శనలు:**







**జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

విద్యార్థులు పాఠశాల స్థాయి నుండే శాస్త్రీయ ఆలోచనలను అలవర్చుకొని,ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించుకోవాలని కరీంనగర్ ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు కూర రఘోత్తంరెడ్డి అన్నారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎన్.టి.పి.సి రామగుండంలో మూడు రోజుల పాటు జరగనున్న పెద్దపల్లి జిల్లాస్థాయి బాల వైజ్ఞానిక %డ% ఇన్ స్పైర్ అవార్డ్స్ ప్రదర్శనలను ఆయన బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థులు తమ వ్యక్తిగత అభివృద్ధికి వినియోగించుకోవాలని సూచించారు.ఇదే సమయంలో తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపి సన్మార్గంలో నడిచేలా, సత్ప్రవర్తనతో మసలుకునేలా చూడాలన్నారు.కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జిల్లా విద్యాశాఖాధికారి డి.మాధవి మాట్లాడుతూ పిల్లలు ఇలాంటి వైజ్ఞానిక ప్రదర్శనలలో పాల్గొనడం వల్ల నాయకత్వ లక్షణాలు అలవడడంతో పాటు స్నేహితులతో కలిసిమెలిసి ఉండడం నేర్చుకుంటారన్నారు.డి.ఎల్.బి.వి.పిలోని ఏడు ఉప అంశాల్లో 241, డి.ఎల్.ఇ.పి.సిలో 71 ఎగ్జిబిట్స్ పాల్గొంటున్నట్టు డి.ఇ.ఓ ఈ సందర్భంగా తెలిపారు. జిల్లా సైన్స్ అధికారి బి.రవినందన్ రావు వివిధ రాష్ట్ర,జాతీయ, అంతర్జాతీయ వైజ్ఞానిక ప్రదర్శనలలో మన జిల్లా విద్యార్థులు గతంలో రాణించి సాధించిన అవార్డుల వివరాలను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్ కొలిపాక సుజాత, రామ గుండం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్. మోహన్, మండల విద్యాధికారులు టి.విమల, కె.ఏకాం బరం ,స్వర్ణలత పలువురు ప్రదానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు,గైడ్ టీచర్స్,బాల శాస్త్రవేత్తలు, విద్యార్థులు ఉపాధ్యాయులు ఇందులో పాల్గొన్నారు.అంతకు ముందు ఎన్.టి.పి.సి పాఠశాల విద్యార్థినిలు చేసిన స్వాగత నృత్యం అందరినీ ఆకట్టుకున్నది.మ్యాజిక్ రాజా యాంకరింగ్ అలరించింది.

## భారతీయ సాంస్కృతిక,కళ పోటీలకు భగవద్గీత కంఠత పోటీలు

**–ఉత్తమ యువజన, సేవ పునస్కారాల దరఖాస్తులకు కూడా ఆహ్వానం**

**జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ప్రేమ చారిటబుల్ ట్రస్ట్, పర్ఫెక్ట్ ఎడ్యుకేషనల్ సొసైటీ సంయుక్త నిర్వహణలో మదర్ ఇండియా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో రానున్న స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని జాతీయ యువజన ఉత్సవాలలో భాగంగా భారతీయ సాంస్కృతిక, కళ, నృత్య,వ్యాసరచన పోటీలతోపాటు భగవద్గీత శ్లోక కంఠత పోటీలకు, ఉత్తమ యువజన పురస్కారం, ఉత్తమ సేవా పురస్కారాలకు కూడా దరఖాస్తులకు ఆహ్వానం కోరుతున్నట్లు స్వచ్ఛంద సంస్థల వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి స్వప్న మహేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలకు నర్సరీ నుండి పి. జి. వరకు అర్హులని, ఓపెన్ విభాగంలో వయస్సు,చదువు పరిమితి లేదని ఆయన తెలిపారు. పోటీలలో గెలుపొందిన విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు ప్రశంస పత్రాలు, ప్రోత్సాహక బహుమతులు ప్రముఖుల చేతుల మీదుగా పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు.వివిధ రంగాలలోని సేవకులకు ఉత్తమ యువజన పురస్కారం, ఉత్తమ సేవా పురస్కారాల పంపిణీ కార్యక్రమం ఉంటుందని ఆయన అన్నారు. ఆసక్తి కలిగిన వారు డిసెంబర్ 30 సోమవారం వరకు వారి వారి పేర్లు నమోదు చేసుకోగలరని వారు కోరారు. మిగతా వివరాలకు చరవాణి నెంబర్లు :9704652590,8008715158 లకు సంప్రదించగలరని వారు తెలిపారు.

## ముస్తాబాద్ అయ్యప్ప ఆలయంలో భగవద్గీత జయంతి ఉత్సవాలు



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /డిసెంబర్ –11(అక్షరం న్యూస్ )**

గీతా జయంతి సందర్భంగా ముస్తాబాద్ అయ్యప్ప ఆలయంలో రాజు గురు స్వామి ఆధ్వర్యంలో భగవద్గీత పుస్తకాలకు పూజలు చేసి శ్లోకాలు పఠించి గీతా పుస్తకాలు పంపిణీ చేసి గీతా జయంతి ఉత్సవాలు నిర్వహించారు . ఈ సందర్భంగా రాజు గురు స్వామి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భగవద్గీత చదవాలనీ ముఖ్యంగా యువత తమ లక్ష్య సాధనకు గీతా ఎంతో ఉపయోగపడుతుందని, ప్రతి ఇంటి నుండి తమ పిల్లలను దేశ, ధర్మ రక్షణకు అంటే ఋశ్శ ఆర్ ఎస్ ఎస్ , ఆర్మీలో చేర్పించలని పిలపునిచ్చారు అయ్యప్ప కమిటి కార్యదర్శి కాల్వ బాలాజీ మాట్లాడుతూ హిందూ సమాజాని బలహీన పరచడానికి అహింసా పరమో ధర్మః అని సగం శ్లోకం మాత్రమే మనకి అలవాటు చేశారు, కానీ లిఅహింసా పరమో ధర్మః ధర్మ హింసా తథైవ చ అనే పూర్తి శ్లోకం ఆచరించవలసిన సమయం ఆసన్నమైందిఅన్నారు , సంఘటిత సమాజమే నిర్మాణమే హిందు సమాజానికి రక్షణ అని గుర్తు చేశారు. అనంతరం భాజపా మండల అధ్యక్షులు మెరుగు అంజగౌడ్ మాట్లాడుతూ భగవద్గీత అనేది జీవిత మొదటి దశలోనే చదవాల్సి పుస్తకం అని శ్రీ కృష్ణ పరమాత్మ యుద్ధం ప్రారంభానికి ముందు అశక్తుడుగా ఉన్న అర్జునుడికి హితోపదేశం చేసి యుద్ధానికి సన్నదం చేశాడని . ఈ గీతా చదివితే మనల్ని కూడా కార్యోన్ముఖులయ్యేలా చేస్తుందని, ప్రస్తుతం పోరుగు దేశాలలో అస్థిర ప్రభుత్వాలు అంతఃకలహాలు ఉన్నాయని మన దేశం దృఢమైన నాయకత్వంతో అభివృద్ధి వైపు పయనిస్తుంది. కానీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అసాంఘిక శక్తులు దేశంలో కలహాలు సృష్టించకుండా మనమందరం సంఘటితంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందు పరిషత్ మండల అధ్యక్షులు గూడెం దేవేందర్ , తోట ధర్మేందర్ , తలారి నర్సయ్య , కొండ యాదగిరి గౌడ్ , రాము మేస్త్రీ అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## గాయత్రి విద్యా నికేతన్‌లో గీతా జయంతి వేడుకలు



**పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 11అక్షరం న్యూస్**

పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యా నికేతన్ లో గీతా జయంతిని వేడుకలను నిర్వహించారు ఈ సందర్భంగా శ్రీ కృష్ణుని విగ్రహానికి గాయత్రి విద్యాసంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్ లు పూలమాల వేశారు అనంతరం ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కర్తవ్య నిర్వహణలో ఎదురయ్యే సమస్యలకి సందిగ్ధతకి సమాధానంగా భగవద్గీత ఈ నాటికీ ఏ నాటికీ ప్రమాణంగా నిలుస్తుంది అన్నారు ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో అద్భుత ఆవిష్కరణలు చేసిన పలువురు విజ్ఞాన శాస్త్రవేత్తలు సైతం తమ ఆవిష్కరణలకు ప్రేరణ భగవద్గీత లోని కొన్ని వాక్యాలే అని చెప్పడం భగవద్గీత యొక్క గొప్పదనాన్ని తెలియజేస్తుందన్నారు ఇది సుమారు 5500 సంవత్సరాల పూర్వం ఉపదేశించబడినా కూడా ప్రస్తుత కాలపు మానవులకు ఉపయోగపడడం విశేషము అని అన్నారు మానవుల్ని మానవత్వం కలిగిన మంచి మార్గంలో నడిపిస్తుందని సాక్షాత్తు కృష్ణ భగవానుడు బోధించిన జ్ఞానము గనుక ఇది హిందువుల పరమ పవిత్ర గ్రంథాలలో ఒకటన్నారు కాబట్టి విద్యార్థులంతా గీతా పారాయణం చేయడం వల్ల ఎన్నో గొప్ప విషయాల పట్ల జ్ఞానం పొంది మంచి మార్గంలో జీవితాన్ని సాగించడానికి దోహదపడుతుందని అన్నారు ఇది కేవలం ఒక మతానికి సంబంధించిన గ్రంథంగా భావించకుండా మన జీవన గమనంలో గొప్పగా రాణించడానికి ఇందులో శ్రీ కృష్ణ భగవానునిచే చెప్పబడిన ఉపదేశాలు ఎంతగానో ఉపకరిస్తాయని అన్నారు అందువల్లనే భగవద్గీత పుట్టిన రోజుని మనం గీతా జయంతిగా నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు అనంతరం ఇటీవల హైదరాబాద్ లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీల్లో పాల్గొని అద్భుత ప్రతిభ చూపిన పూరెల్ల హన్విత 9వ తరగతి కొమురవెల్లి కార్తీక్ 7వ తరగతి లకు ఛైర్మన్ దంపతులు ప్రశంసా పత్రాలు ప్రదానం చేశారు ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు ఆలపించిన భగవద్గీత శ్లోకాలు అందరినీ ఆశ్చర్యచకితులను చేశాయి అనంతరం తక్కువ సమయంలోనే ఎక్కువ మంది విద్యార్థులు భగవద్గీత శ్లోకాలను కంఠస్థం చేసి రాష్ట్ర స్థాయిలో తమ ప్రతిభను చూపడంలో విశేష కృషి చేసిన ఉపాధ్యాయురాళు ్ళ సృజన శాంత లక్ష్మి రాజమణి లను శ్రీనివాస్ రజనీ దేవి దంపతులు సన్మానించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్ ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

## ఎస్సీ నిరుద్యోగ యువతకు మూడు నెలల ఉచిత శిక్షణ వసతి

**జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

తెలంగాణ ఎస్సీ కులాల కో–ఆపరేటివ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పెట్రోల్ కెమికల్స్ ఇంజనీరింగ్ టెక్నాలజీ( సి పెట్) ఆధ్వర్యంలో మూడు నెలల పాటు ప్లాస్టిక్ ప్రాసెసింగ్ మౌల్డింగ్ విభాగాలలో ప్లేస్మెంట్ ఓరియంటేషన్ ఉచిత శిక్షణ నిర్వహిస్తున్నామని సంస్థ అధికారి ఎస్ గోవిందప్ప తెలిపారు. ఎనిమిదవ తరగతి పాస్ అయి 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతీ యువకులు ఈ శిక్షణకు అర్హులేనని అని అన్నారు ప్లాస్టిక్ ప్రాసెసింగ్ ఆపరేటర్ అసిస్టెంట్ ఇంజక్షన్ మౌల్డింగ్ మిషన్ ఆపరేటర్ రెండు విభాగాల్లో శిక్షణ ఇస్తామని తెలిపారు ఎంపికైన వారందరికీ ఉచితంగా భోజనం వసతి ఉంటుందని పేర్కొన్నారు ఎస్సీ కులానికి చెందిన వారు తమ క్యాస్ట్ సర్టిఫికెట్ విద్యార్హతలతో దరఖాస్తు చేసుకోవాలన్నారు వివరాలకు9959333417 సంప్రదించాలని అన్నారు

## యాదాద్రి గిరి ప్రదక్షిణ లో పాల్గొన్న ఎన్ టి పి సి అయ్యప్ప సేవకులు



**జ్యోతి నగర్, ఎన్ టి పి స డిసెంబర్11: పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

యాదాద్రి లక్ష్మి నరసింహస్వామి వారి దేవాలయం మొదటి సారిగా ప్రత్యేకంగా మహిమా న్వి త మైన గిరి ప్రదక్షిణ రాష్ట్రంలోని అయ్యప్ప స్వాములచే బుధవారం ఉదయం ఆరు గంటలకు అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంనకు అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ రాష్ట్ర సభ్యుడు జనగామ తిరుపతి ఆధ్వర్యంలో ఎన్ టి పి సి, టౌన్ షిప్ అయ్యప్ప దేవాలయం నుండి అయ్యప్ప సేవకులు ఆరెల్ల వేణు గోపాల్ గౌడ్ స్వామి, పి భరత్ స్వామి , వి రమా కాంత్, నందం నాగవర్ధన్ రావు లు పాల్గొన్నారు. ఇట్టి గిరి ప్రదక్షిణ అనంతరం అయ్యప్ప స్వాములకు స్వామి వారి ప్రత్యేక దర్శనం తో పాటు స్వామి వారి దివ్య ప్రసాదం ఉచితంగా పొంది, తరించి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి ఆశీస్సులు పొందారు. అనంతరం ఇదే యాత్రలో పాత యాదగిరి దేవాలయం, నాగిరెడ్డి పల్లె లోని సిద్ద గురు శ్రీ రమణానంద మహర్షి వారి మఠం లోని బంగారు లింగం ని మరియు స్వర్ణగిరి దేవాలయం లో ని వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని చివరగా నిముషాంబిక అమ్మ వారి దేవాలయం లో ప్రత్యేక పూజలు చేపించినట్లు అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ సభ్యుడు జనగామ తిరుపతి తెలిపారు

# ఆటల పోటీలలో గెలుపు ఓటములు తాత్కాలికం

## - ఆర్జి-3 జిఎం ఎన్ సుధాకర్ రావు -ముగిసిన కంపెనీ స్థాయి అథ్లెటిక్స్ , స్విమ్మింగ్, త్రో బాల్ పోటీలు




**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) డిసెంబర్ 11 అక్షరం న్యూస్:** ఆటల పోటీలలో గెలుపు ఓటనీలు తాత్కాలికమని కీరాస్ఫూర్తిని ప్రదర్శించి క్రీడల్లో పాల్గొనాలని ఆర్జి-3 జిఎం ఎన్ సుధాకర్ రావు.రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండు రోజులుగా నిర్వహించిన కంపెనీ స్థాయి అథ్లెటిక్స్ , స్విమ్మింగ్, త్రో బాల్ పోటీలలో భాగంగా బుధవారం రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం నందు ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి లిరామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావులి ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటల పోటీలలో గెలుపు ఓటములు తాత్కాలికమని , కావున క్రీడాకారులు పట్టు వదలకుండా సాధన చేస్తే విజయం తప్పకుండా వరిస్తుందని అన్నారు. క్రీడాకారులు క్రమం తప్పకుండా సాధన చేస్తూ కోల్ ఇండియా స్థాయి పోటీల్లో రాణించి సంస్థకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ పోటీలను నిర్వహించడంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, విజయవంతం చేయడంలో కృషి చేసిన నిర్వాహకులందరికీ అభినందనలు తెలిపారు. ఈ పోటీలలో పాల్గొన్న క్రీడాకారులు వారి అభిప్రాయాలను తెలియజేస్తూ పోటీల సందర్భంగా చాలా చక్కని వసతులు, ఏర్పాట్లు చేశారని అన్నారు. ఎలాంటి విభేదాలకు తావివ్వకుండా నిర్వాహకులు ఈ పోటీలను నిర్వహించడం సంతోషకరమన్నారు. ఈ పోటీల్లో బెల్లంపల్లి-మందమర్రి, శ్రీరాంపూర్, రామగుండం - 1%ట%2, రామగుండం 3 -భూపాలపల్లి, మణుగూరు-ఇల్లందు, కార్పోరేట్-కొత్తగూడెం రీజియన్ల నుండి సుమారు 300 మంది క్రీడాకారులు 49 విభాగాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రారెడ్డి, ఎన్. శ్రీనివాసరావు, అధికారుల సంఘం అధ్యక్షుడు సి.హెచ్. వెంకటరమణ, ఎస్వోటుజియం జి.రఘుపతి, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, అధికారులు షబ్బిరుద్దీన్, గుర్రం శ్రీహరి, గౌరవ కార్యదర్శి వి.సునీల్ ప్రసాద్ , అసిస్టెంట్ స్పోర్ట్స్ సూపర్వైజర్ జాన్ వెస్లి, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ నరసింహ రెడ్డి, ఇతర అధికారులు, స్పోర్ట్స్ సూపర్వైజర్లు, కార్మిక సంఘాల నాయకులు, సీనియర్ క్రీడాకారులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## మాటలు వక్రీకరించిన వారిపై చర్యలు తీసుకోవాలి




**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ డిసెంబర్ 11**

శాసనసభ్యుని మాటలు వక్రీకరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మహబూ బాబాద్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ కోరారు. ఇట్టి విషయంపై బుధవారం జిల్లాలోని సీరోల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మనకు సమావేశంలో ఆయన మాట్లాడుతూ డోర్నకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ రాంచందర్ నాయక్ అసెంబ్లీ సమావేశంలో మాట్లాడిన తీరును వక్రీకరించి కొందరు టిఆర్ఎస్ నాయకులు సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేశారని అన్నారు. తప్పుడు వార్తలను సోషల్ మీడియాలో ప్రచారం చేసిన వ్యక్తులను గుర్తించి వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. రామచంద్రనాయక్ విద్యావేత్త వారి మాట్లాడిన తీరును వక్రీకరించడం చాలా చిగ్గుచేటుని, కావాలని కొంతమంది బిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే పై బురద చల్లాలని చూస్తున్నారని, ముఖ్యంగా దీనికి సంబంధించి ప్రతి మండల పోలీస్ స్టేషన్లో వారిపై కంప్లైంట్ ఇచ్చి తగిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను అన్యాయలకు గురిచేసి తప్పుడు కేసులు పెట్టి ప్రజలను ఇబ్బంది పెట్టారు. ఇలాంటి పెయిడ్ యూట్యూబర్ లను మరియు సోషల్ మీడియా వ్యక్తులను ఎమ్మెల్యే పై విమర్శలు చేయడం సిగ్గుచేటు అని, మా ఎమ్మెల్యే కష్టపడిన ప్రతి ఒక్క కార్యకర్త కి ఒక మార్గం చూపారని, సామాన్య కార్యకర్తగా ఉన్న నన్ను జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా చేయడం కొంతమంది టిఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని ,ఎలాగైనా ఎమ్మెల్యేను బదనం చేయాలని కక్షపూరితంగా ఇలాంటి వక్రీకరణ సృష్టిస్తున్నారు. అలాంటి వారిని తగిన బుద్ధి చెప్పుతమని అన్నారు. ఈసమావేశంలో సీరోల్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బుడిగం లక్ష్మీనారాయణ, గవిని వెంకన్న, గంద్రాతి సత్యం, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బోడ రమేష్, చిలుక్కోయాలపాడుగ్రామ పార్టీ అధ్యక్షులు, ఊడుగుల వెంకన్న, మన్నెగూడెం గ్రామ పార్టీ అధ్యక్షులు మడి కంటి నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి

### ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి



**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ డిసెంబర్ 11.**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి సిపిఎం పార్టీ జిల్లా అధ్యక్షులు సాదుల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట సమగ్ర శిక్ష ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్ పరిష్కరించాలని కోరుతూ సమగ్ర శిక్ష జిల్లా అధ్యక్షులు మహంకాళి వీరన్న అధ్యక్షతన చేపట్టిన దీక్షలు బుధవారం నాటికి ఆరో రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలకు సంఘీభావం తెలిపిన సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యాశాఖలో పనిచేస్తున్నటువంటి సమగ్ర శిక్ష ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. గత సంవత్సరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చినటువంటి మాటను నిలబెట్టుకుని రాష్ట్రంలో ఉన్న 19వేల మంది సమగ్ర శిక్ష ఉద్యోగుల యొక్క కుటుంబాల్లో వెలుగులు నింపాలని డిమాండ్ చేశారు. ఒకవేళ చట్టపరమైనటువంటి అడ్డంకులు వచ్చినట్లయితే అప్పటివరకు పే స్కేల్ ఇచ్చి ఓ కమిషన్ వేసి ఇతర రాష్ట్రాల్లో ఏవిధంగానైతే సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేశారో అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో కూడా రెగ్యులర్ చేయాలని చెప్పేసి డిమాండ్ చేశారు. ఒక రాష్ట్రంలో విద్యావ్యవస్థ బలోపేతం కావడానికి సమగ్ర శిక్ష ఉద్యోగులు క్షేత్రస్థాయిలో కీలక పాత్ర పోషిస్తున్నారు. మరి గత 18 సంవత్సరాలుగా వారి యొక్క శ్రమదోపిడి జరిగింది ఇప్పటికైనా పెద్ద మనసు చేసుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ఉద్యోగుల యొక్క జీవితాల్లో వెలుగులు నింపాలని కోరారు. ప్రభుత్వం గనుక కాలయాపన చేసి వీరిని భయభ్రాంతులకు గురిచేసి వారి యొక్క ఉద్యోగాలను తీసేస్తామని, సస్పెండ్ చేస్తామని చెప్పి భయపెట్టినట్లయితే వారిని మేమంతా ఉంటాం. భవిష్యత్తులో సమగ్ర శిక్ష ఉద్యోగులు చేయబోయే పోరాటాల్లో మేము ముందు వరుసలో ఉంటామని తెలియజేశారు. దీక్షలకు సంఘీభావం తెలిపిన వారిలో కెవిపిఎస్ జిల్లా నాయకులు దొడ్డేలా రామ్మూర్తి, సేవాలాల్ సేన నాయకులు దారావత్ వెంకన్న, సేవాలాల్ నాయకులు ఉన్నారు. దీక్షలో సమగ్ర శిక్ష ఉద్యోగులు మల్లేశం ఉదయ్ నవీన్ ప్రభాకర్ రవి గణేష్ కేజీబీవీ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## గ్యారేంటీల గారడితో

## అధికారంలోకి కాంగ్రెస్ ప్రభుత్వం..!

### ఇచ్చిన హామీలు అమలు చెయ్యకుండా విజయోత్సవాలా..!!...

### శ్రీనివాస్ గోమాస బిజేపి నాయకుల బైక్ ర్యాలీ



**జ్యోతి నగర్ ఎన్ టి పి సి డిసెంబర్ 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ న్యూస్**

రామగుండం నియోజకవర్గ యాత్ర ప్రముఖ్ మెరుగు హనుమంతు గౌడ్ ఆధ్వర్యంలో కార్యక్రమ అతిథిగా రామగుండం బిజేపి ఇంచార్జ్ కందుల సంధ్యారాణి , విశిష్ట అతిథిగా గోమాస శ్రీనివాస్ పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత విధానాలను నిరసిస్తూ భాజపా ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.రామగుండం నియోజకవర్గంలోని వివిధ మండలాలకి చెందిన సీనియర్ నాయకులు ,కార్యకర్తలు కార్యక్రమం పాల్గొన్నారు..ఎన్.టీ.పీ.సి నుండి బయలుదేరిన ర్యాలీ గోదావరిఖని చౌరస్తా మీదుగా, 5 ఇంక్లైన్ చౌరస్తా, విఠల్ నగర్,తిలక్ నగర్,రమేష్ నగర్,అడ్డగుంట పల్లి,మార్కండేయ కాలని,జి.ఏం కాలనీలలో ర్యాలీగా కొనసాగి లక్ష్మీనగర్ చౌరస్తాలో ముగించుకోవడం జరిగింది.. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారెంటీలు పూర్తిగా మోసపూరితమైనవని, అవి ప్రజలను మభ్యపెట్టడమే లక్ష్యంగా చేయబడ్డాయని రామగుండం నియోజకవర్గ నేతలు విమర్శించారు..ఈ సందర్భంగా పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి లిగోమాస శ్రీనివాస్లి గారు మరియు లికందుల సంధ్యారాణిలి మాట్లాడుతూ....కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కి ఏడాది కాలం గడచినప్పటికీ వారు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడంలో విఫలమైందని అన్నారు...ప్రజలను మోసం చేస్తూ తాము పెద్దగా ఏదో సాధించినట్టు విజయోత్సవాలు జరుపుకోవడం విడ్డూరంగా ఉందని అన్నారు.ప్రజలు భారాస సర్కారుకు బుద్ధి చెప్పి, కాంగ్రెస్ పార్టీకి అధికారం అప్పగిస్తే.. ఏడాది పాలన పూర్తవుతున్నా ఇచ్చిన ఆరు గ్యారంటీలు పూర్తిగా అమలు చేయకుండా మోసం చేస్తోందని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఏడాది పాలనకే విజయోత్సవాల పేరిట ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు....రైతు భరోసా, మహిళలకు రూ.2500, రూ. 4 వేల పింఛన్తోపాటు యువతి యువకులకి ఇచ్చిన ఇతర హామీలు ఎప్పుడు అమలు చేస్తారని ప్రశ్నించారు...ప్రభుత్వాలు ఏర్పడితే ప్రజల తలరాతలు మారాలి కాని, ఇక్కడ విగ్రహాల రూపాలు మారుతున్నాయని అన్నారు..నియోజకవర్గం ప్రజలకు కాంగ్రెస్ పార్టీ వాగ్దానాల వెనుక దాగిన వాస్తవాలను తెలియజేయడానికి, వారికి బీజేపీ ఆదర్శాలను చేరువ చేసేందుకు ఈ ర్యాలీ నిర్వహించబడిందని అన్నారు.కేంద్ర ప్రభుత్వం నడిపిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల దృష్టికి తీసుకువస్తూ, కాంగ్రెస్ విధానాల మోసాలను ఎండగట్టడం బీజేపీ బాధ్యతగా భావిస్తోంది అన్నారు. రాబోయే రోజుల్లో రామగుండం నియోజకవర్గం మొత్తం భాజపా జెండా ఎగరేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ ర్యాలీ రామగుండం ప్రజల్లో ఉత్సాహాన్ని నింపుతూ, కాంగ్రెస్ పార్టీపై నమ్మకాన్ని కోల్పోవడానికి మేల్కొలుపు అన్నారు. భాజపా పార్టీ ప్రజలకు సేవ చేస్తూ, రామగుండం నియోజకవర్గం అభివృద్ధి దిశగా నడిపేందుకు సిద్ధంగా ఉందని ఈ ర్యాలీ ద్వారా మరోసారి స్పష్టం చేసింది.ఈ కార్యక్రమంలో జిల్లా యాత్ర ప్రముఖ్ కాశీపేట శివాజీ, రామగుండం యాత్ర సహ ప్రముఖ్ పిడుగు కృష్ణ, మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సోమారపు లావణ్య, పెద్దపల్లి రవీందర్ ,మహావాది రామన్న,జక్కుల నరహరి,జనగామ శివరాం,బూడిద రమేష్ మండల అధ్యక్షులు మిట్టపల్లి సతీశ్,కోడూరి రమేష్, గుండబోయిన భూమన్న ,గోపగాని నవీన్ గౌడ్,బాణాల స్వామి నాయకులు సిలువేరు అంజి,ఈదునూరి చిరంజీవి,పళ్ళికొండ నర్సింగ్ ,తోట కుమారస్వామి,అందె రాజ్ కుమార్, పంగ రవి, బుంగ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## వయోధికుల హక్కులు పరిరక్షించాలి




**జ్యోతి నగర్ ఎన్ టి పి సి డిసెంబర్ 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

హైదరాబాద్ రవీంద్ర భారతి లో బుధవారం తెలంగాణ స్టేట్ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ (టాస్కా) 9వ ఆవిర్భావ దినోత్సవ వార్షిక సమ్మేళనం, హక్కుల పరిరక్షణ , డైరీ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సుప్రభాత టౌన్ షిప్ కొర్రెముల యూనిట్ అధ్యక్షులు బంగారి రాజయ్య, ప్రధాన కార్యదర్శి ఆళ వందార్ వేణు మాధవ్ ఆధ్వర్యంలో ఈ సమ్మేళనం లో దాదాపు 30 మంది వయోధికులు సుప్రభాత్ టౌన్షిప్ యూనిట్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూనిట్ కార్యదర్శి వేణు మాధవ్ మాట్లాడుతూ కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో నివసిస్తున్న వయోధికులకు బస్సు ప్రయాణంలో రాయితీ ఇచ్చినట్లుగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సులలో మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం ఇచ్చినట్లుగా పురుష వయో వృద్ధులకు ఉచిత బస్సు రవాణా సదుపాయం కల్పించాలని, ప్రతి జిల్లాలో డే కేర్ సెంటర్స్, వయోధికుల సంరక్షణ చట్టం అమలు పరచాలని, వయోధికులకు కుటుంబ సభ్యులచే జరిగే హింస అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బంగారి రాజయ్య, కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్, ఉపాధ్యక్షులు కంచె బీరయ్య, జాయింట్ సెక్రటరీ ఎం.రాజా నర్సు, శ్రీనివాస్,ఏ.ప్రభాకర్,కొట్టే మల్లయ్య, ప్రతాప్ సింగ్,చుక్కల నర్సయ్య.బి.మల్లయ్య, వెంకట్ రెడ్డి. ఈశ్వర్ దాస్ ,వెంకట్ రెడ్డి,సర్జిత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు

## అయ్యప్ప స్వామి దేవాలయంలో ఘనంగా అభిషేక మహోత్సవం



**సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా), డిసెంబరు 11, అక్షరం న్యూస్.**

సుల్తానాబాద్ మండల కేంద్రంలోని నీరుకుల్ల రోడ్డులో కొలువున్న శ్రీ శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో బుధవారం స్వామివారి మూల విరాట్టుకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా అభిషేక మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు సుంపటం కార్తీక్ ఆచార్యుల సారధ్యంలో అయ్యప్ప స్వామి నామస్మరణ, సంకీర్తనలతో శరణు ఘోష చేస్తూ స్వామివారికి పంచామృత సహిత ఫలాభిషేకం, అలంకారం, పుష్పార్చన, ధూప దీప నైవేద్యం, మహా హారతి, మంత్రపుష్పం గావించిన అనంతరం భక్తులకు ఆశీర్వాదం, తీర్థప్రసాద వితరణ చేశారు.

ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు, అయ్యప్ప మాలాధారులు, దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ సందర్భంగా నిరుపేద కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేసిన కౌన్సిలర్ కల్లూరి రాజు



**రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ డిసెంబర్ 11 (అక్షరం న్యూస్):**

సిరిసిల్ల పట్టణం వెంకంపేటలోని నిరుపేద కుటుంబానికి చెందిన మహమ్మద్ రౌఫ్ -కరీమబీ ల కుమారుడు మహమ్మద్ నదీమ్ వివాహం సందర్భంగా స్థానిక 36 వ వార్డు కౌన్సిలర్ కల్లూరి రాజు 50 కిలోల బియ్యం నూతన వరుని కుటుంబానికి అందజేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వరుని బంధువులు హర్షం వ్యక్తం చేస్తూ కౌన్సిలర్ కల్లూరి రాజుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గడ్డం వెంకటేష్, కొక్కుల నర్సయ్య, కోడూరి మల్లేశం, సిరిగిరి శేఖర్, లింగంపెల్లి దేవయ్య, గోక లక్మిరాజం, గెంట్యాల తులసీదాస్, అడిగొప్పుల దేవదాస్, బొల్లి అంబదాస్, బింగి శ్రీధర్, బంధువులు పాల్గొన్నారు.

## హెచ్.పి గ్యాస్ వినియోగదారులు ఉచితంగా భద్రతా తనిఖీలు చేయించుకోవాలి



**భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం/ డిసెంబర్.11/అక్షరం న్యూస్**

: కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన హెచ్.పి.సీఎల్ అధికారుల ఆదేశాల ప్రకారం ప్రతీ హెచ్.పి గ్యాస్ వినియోగ దారుడు గ్యాస్ సిలిండర్ బుక్ చేశాక మీ యొక్క రిజిస్టర్డ్ మొబైల్ కు వచ్చే 4 అంకెల ఓ.టి.పి. ని విధిగా డెలివరీ బాయ్స్ కి చెప్పి గ్యాస్ సిలిండర్ తీసుకోవాలని తెలంగాణ రాష్ట్రపౌరసరఫరాల సంస్థ కొత్తగూడెం మరియు పాల్వంచ ల మేనేజర్ అనంతుల లక్ష్మీనారాయణ సూచనలు జారీ చేశారు. ఈ- కె.వై.సి మరియు భద్రత తనిఖీ డెలివరీ బాయ్స్ తో లు చేయించుకోవాలని తెలియచేశారు. మా డెలివేరి బాయ్స్ మీ ఇంటికి వచ్చినప్పుడు వారికి సహకరించి గ్యాస్ సిలిండర్ బుక్ చేశాక మీ యొక్క రిజిస్టర్డ్ మొబైల్ కు వచ్చిన 4 అంకెల ఓ.టి.పి. ని డెలివేరి బాయ్స్ కు చెప్పి గ్యాస్ సిలిండర్ తీసుకోవాలని అలాగే మీరు డెలివేరి బాయ్ తో కానీ మాఆఫీసు నుండి వచ్చిన మెకానిక్ తో గాని ఈ-కె.వై.సి మరియు భద్రత తనిఖీ లుకూడా వారితో చేయించుకొని వారితో సహకరించి మీకు గ్యాస్ సరఫరాలో అంతరాయం లేకుండాచూసకోగలరనీ విజ్ఞప్తి చేశారు. ఇది పూర్తిగా ఉచితమని, హెచ్.పి.సి యల్. అధికారులు ఈనెల 25.12.2024 వరకు ఆఖరు తేదీగా ప్రకటించారు. మరియు గ్యాస్ సరఫరాలో అంతరాయం రాకుండా చూసుకోగలరనీ, ఒకవేళ మీరూ భద్రతా తనిఖీ చేయించు కొననిచో మీకు తదుపరిగ్యాస్ సరఫరాలో హెచ్. పి. సి. యల్. వారు తీసుకొను చర్యలకు పౌర సరఫరాల సంస్థ ఎటువంటి బాధ్యతవహించదనీ పేర్కొన్నారు .

## ఆరు గ్యారంటీల పేరుతో గారడి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం




**హుస్నాబాద్ /సిద్దిపేట డిసెంబర్ 11(అక్షరం న్యూస్ )**

ఆరు గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం గారడి చేస్తుందని బిజెపి హుస్నాబాద్ అసెంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై గడిచిన సంవత్సరం కాలం లో కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతూ కాంగ్రెస్ గ్యారంటీల గారడి పేరుతో ప్రజలకు ఇస్తానన్న 6 గ్యారంటీల వైఫల్యాలను ప్రశ్నిస్తూ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మొదటగా ప్రభుత్వ ఆసుపత్రి నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు బైక్ ర్యాలీ తో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి హాజరై ఆరు గ్యారంటీల అమలు పై ప్రశ్నించారు. పూర్తిస్థాయిలో రైతు రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేసిందన్నారు. కేవలం కొంతమంది కుటుంబాలకు మాత్రమే 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ను అందించిందన్నారు. స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్ ఎన్నికల సమయం లో హుస్నాబాద్ ను కరీంనగర్ జిల్లాలో కలుపుతా అని ఓట్లు దండుకొని మాట మరిచారన్నారు. కొత్తకొండ తో పాటు ఇందుర్తి లను మండలాలు చేస్తాఅని ఇప్పుడు వాటి ఉసేత్తడం లేదన్నారు. ప్రాజెక్టులో భాగంగా గతంలో భూములు కోల్పోయిన వారికి మళ్ళీ తిరిగి ఇప్పిస్తా అని మాట ఇచ్చారన్నారు. గ్రామ పంచాయతీలకు ఇప్పటివరకు నిధులు ఇవ్వకుండా భ్రష్టు పట్టిస్తున్నారు. అసెంబ్లీ కన్వీనర్ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ హుస్నాబాద్ ను ఎన్నికల సమయంలో మొదటి హామీని కరీంనగర్ లో కలిపేందుకు చర్యలు తీసుకోకపోతే సంక్రాంతి తర్వాత ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. ప్రజా సమస్యల పక్కనపెట్టి కాంగ్రెస్ రాజకీయాలు చేస్తుందన్నారు. ఈ కార్నర్ మీటింగ్ లో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు లక్కిరెడ్డి తిరుమల, హనుమకొండ జిల్లా కార్యదర్శి మాచర్ల కుమార్, అసెంబ్లీ కో కన్వీనర్ జనగామ వేణుగోపాల రావు ఓబిసి మోర్చా సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బొమ్మగాని సతీష్, మహిళా మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి తోట స్వరూప, దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బత్తుల శంకర్,హుస్నాబాద్ పట్టణ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాస్,హుస్నాబాద్ రూరల్ మండల అధ్యక్షులు వెల్దండి రాజేంద్రప్రసాద్ అక్కన్నపేట మండల అధ్యక్షులు రామంచ మహేందర్ రెడ్డి కోహెడ మండల అధ్యక్షులు ఖమ్మం వెంకటేశం సైదాపూర్ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ రెడ్డి,ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు కుడితాడి చిరంజీవి, భీమదేవరపల్లి మండల అధ్యక్షులు పైడిపల్లి పృథ్వీరాజ్, చిగురుమామిడి మండల అధ్యక్షుడు పైడిపల్లి శ్రీనివాస్ నాయకులు గోపాల్ రెడ్డి మడక రవి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



# సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించిన ప్రభుత్వాలు...

## సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి బానోత్ సీతారాం నాయక్.



**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ డిసెంబర్ 11.** ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దారి మళ్లించాయని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి బానోత్ సీతారాం నాయక్ ఆరోపించారు. బుధవారం పురపాలక సంఘ పరిధిలోని16వ వార్డులో ప్రజా సమస్య పరిష్కారానికి ఇంటింటికి సిపిఎం కార్యక్రమాన్ని నిర్వహించారు. 16వ వార్డు పరిధిలోని ఏటిగడ్డ తండా ఎల్ బి జి నగర్, కంకర్ మిల్లు తండా, గిరిప్రసాద్ నగర్ లో సిపిఎం శాఖ కమిటీల ఆధ్వర్యంలో శాఖ కార్యదర్శి బడుగుల లక్ష్మయ్య బానోత్ ప్రకాష్ బానోతు వీరు నాయక్ అధ్యక్షత నిర్వహించగా ఇంటింటికి సిపిఎం పార్టీ బృందం సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేద ప్రజల అండ ఎర్రజండా సిపిఎం అని అన్నారు..గత పాలకుల నిర్లక్ష్యం వల్లే ఎస్సీ ఎస్టీ తండాలు కాలనీలు అభివృద్ధి నోచుకోక కుంటపడిందని అన్నారు. 2019నుండి ఇప్పటి వరకు తండాలు కాలానిలు అభిరుద్దికై కేంద్రం నుండి నేరుగా దళిత, గిరిజన జనాభా ప్రతి పత్తికగా వస్తున్న నిధులను గత కెసిఆర్ ప్రభుత్వం దారి మళ్లించడం వల్లే అభిరుద్ధి జరగకుండా ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని పేర్కొన్నారు.గత పాలకులు కెసిఆర్ మానుకోటగడ్డ మీద నుండి మున్సిపాలిటీ అభివృద్ధి కి ప్రకటించి 50కోట్ల రూపాయలు ఏ పంది కొక్కులు ఎత్తుకెల్లి తిన్నారో చెప్పాలని ప్రశ్నించారు.ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం 57సం.వృధాప్య పింఛన్ ఇప్పటివరకు ఇవ్వలేదాన్నారు. కొత్త పింఛన్ లు రేషన్ కార్డులు ఇందిరామ్మా ఇండ్లు ఇంటి పట్టాలు ఇల్లు కట్టుకొని నివసిస్తున్న వాళ్లకు ఇంటి నెంబర్ లతోపాటు ప్రభుత్వం ప్రకటించిన 6గ్యారెంటీలను వెంటనే ఇవ్వాలని లేని ఎడల ప్రజా అగ్రహానికి గురికాకతప్పదని హెచ్చరించరు.ఈ కార్యక్రమంలో సిపిఎం టౌన్ కమిటీ సభ్యురాలు వంకుడోతూ రమాదేవి వార్డు నాయకులు సారయ్య %౦౨% ముఖరంజాన్ ఆకుల సతీష్ గాంధీ వీరన్న శాఖ సభ్యులు బానోతు సీజ్జిరామ్, బానోతు సుమన్, వాంకుడోత్ హాతీరం, బానోత్ శ్రీరామ్,బానోతు లింగన్న పాక దర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీ.ఎం.కప్ టోర్నమెంట్స్ ప్రారంభం

### క్రీడలకు బడ్జెట్ లోనూ నిధుల కేటాయింపు.క్రీడలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత.
### ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు.





**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), డిసెంబరు 11, అక్షరం న్యూస్.**
సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కాలేజ్ గ్రౌండ్ లో బుధవారం రోజున మండల స్థాయి సీ.ఎం కప్ టోర్నమెంట్స్ ను స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులతో కలిసి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ గ్రామస్థాయి నుండి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులను తయారు చేయాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం సీ.ఎం కప్ టోర్నమెంట్స్ ను నిర్వహిస్తుందన్నారు. స్వయంగా ఫుట్ బాల్ క్రీడాకారుడైన సీ.ఎం.రేవంత్ రెడ్డి క్రీడల ప్రోత్సహించేందుకు ప్రత్యేకించి ఒక యూనివర్సిటీని నెలకొల్పనున్నారని తెలిపారు.గత ప్రభుత్వం క్రీడలను పూర్తిగా విస్మరించిందని అన్నారు. క్రీడలకు పుట్టినిల్లైన సుల్తానాబాద్ లో ఎందరో క్రీడాకారులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి ఈ ప్రాంతానికి పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చారని, ఇదే పరంపరను కొనసాగించాలని ఆయన స్థానిక సీనియర్ క్రీడాకారులను కోరారు. ఇందులో భాగంగా జూనియర్ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ బిరుదు రాజమల్లు స్మారకార్థం తెలంగాణ స్థాయి టోర్నమెంట్స్ ను నిర్వహించనున్నట్టు క్రీడాకారుల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. తాను స్వయంగా బాధ్యతతో ఈ టోర్నమెంట్స్ నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు,ఏఎంసి చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, డివైస్ఓ సురేష్, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ఎం రవీందర్, ఎంపీడీవో, కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# వికాస తరంగిణి ఆధ్వర్యంలో ఘనంగా గీతా జయంతి వేడుకలు

**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), డిసెంబరు 11, అక్షరం న్యూస్.**
గీత జయంతి పర్వదినాన్ని పురస్కరించుకొని సుల్తానాబాద్ వికాస తరంగిణి శాఖ ఆధ్వర్యంలో స్థానిక శ్రీ వేణు గోపాల స్వామి ఆలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భగవద్గీత గ్రంథాలకు పూజలు చేసి గీత పారాయణాన్ని మహిళలంతా కలిసి సామూహికంగా నిర్వహించారు. ప్రతి ఒక్కరూ కుల మతాలకు అతీతంగా భగవద్గీతను పారాయణం చేయవచ్చని ఇది మతాలకు కులాలకు అతీతంగా ఉంటూ మానవుల జీవన విధానాన్ని సక్రమ మార్గాన్ని జీవిత ఔన్నత్యాన్ని చాటి చెపుతుందని వికాస తరంగిణి సుల్తానాబాద్ శాఖ అధ్యక్షులు సాదుల సుగుణాకర్ మహిళా ప్రతినిధులు పల్లా సదాలక్ష్మి, రాజమణి, కొమురవెల్లి లత, నగునూరి లక్ష్మి, ఐతు మానస తదితరులు అన్నారు. భగవద్గీతను కొన్ని సందర్భాల్లోనే గుర్తు చేసుకోవడం ఒక తప్పుడు ఆనవాయితీగా



కొనసాగుతుందని అలా కాకుండా ఇది నిత్య పారాయణం చేసే ఒక మంచి గ్రంథమని సూచించారు. అనంతరం భక్తులకు పండ్ల పంపిణీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో పొదిల్లా రమేష్, ఎస్.ఎం.సి వనజ,పల్లా లలిత,,లెక్కల పల్లవి, యాంశాని రమాదేవి, వసుధ, ధనలక్ష్మి, వసంత సంతోషిని విజయ కాసం లిఖిత సౌమ్య ప్రసాద్ రేవతి తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రికి "నేషనల్ క్వాలిటీ అస్యురేన్స్ సర్టిఫికేషన్"

### సంక్లిష్టమైన ఆపరేషన్లకు కేరాఫ్ అడ్రస్ గా పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి – పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు భేష్ జిల్లా కలెక్టర్: జితేష వి పాటిల్

**భద్రాద్రి జిల్లా/కొత్తగూడెం/ డిసెంబర్.11/అక్షరం న్యూస్:**



పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి లో గతంతో పోలిస్తే వైద్య సేవలు మరింత మెరుగయ్యాయని ఇందుకు జాతీయస్థాయి నేషనల్ క్వాలిటీ అస్యురేన్స్ సర్టిఫికేషన్ రావడమే ఉదాహరణ అని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కొనియాడారు. ఆసుపత్రిలో సేవలు మెరుగు పడటానికి కృషిచేసిన డిసిహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాంప్రసాద్ మరియు వైద్య సిబ్బందిని ఆయన అభినందించారు. గత నెలలో ప్రసవాల సంఖ్య గణనీయంగా పెరిగి 100 వరకు చేరుకోవటం, ఖరీదైన సంక్లిష్టమైన మోకాళ్ళ కీళ్ల మార్పిడి శస్త్ర చికిత్స నిర్వహించటం, రొమ్ము క్యాన్సర్ తో బాధపడుతున్న 60 ఏళ్ల మహిళకు పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స నిర్వహించడం పట్ల జిల్లా కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు. ఇందుకు విశేష కృషి చేసిన ప్రసూతి వైద్యురాలు డాక్టర్ సరళ, డాక్టర్ సోమరాజు దొర మరియు డాక్టర్ శైలేష్ కుమార్ లను ప్రత్యేకంగా అభినందించారు. ఇప్పటికే రూ.78 లక్షలు ఎమ్మెల్యే డిఎంఎఫ్టీ ఫండ్ తో ఆసుపత్రికి కావలసిన సామాగ్రిని కొనుగోలు చేయుటకు టెండర్లు పిలవగా, ఆసుపత్రిలో మహిళా శక్తి క్యాంటీన్ , ఓపెన్ జిమ్ త్వరలో ఏర్పాటు కానున్నాయను, ప్రజలకు అన్ని రకాల వైద్య సదుపాయాలు అందించడంలో ఎటువంటి సహాయం కావాలన్నా తానున్నానని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారు. ఇదే స్పూర్తితో భవిష్యత్తులో కూడా మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాంప్రసాద్, ఆర్ఎంవో సోమరాజు దొర మరియు నర్సింగ్ సూపరింటెండెంట్ లక్ష్మి మరియు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ముగిసిన క్రీడా పోటీలు



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), డిసెంబరు 11,అక్షరం న్యూస్.**
సుల్తానాబాద్ మండల స్థాయి మున్సిపల్ స్థాయి సీ.ఎం. కప్ క్రీడా పోటీలు ముగింపు బహుమతుల కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్, అమీర్ శెట్టి తిరుపతి పాల్గొని క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు హాలో మండల ఇంచార్జ్ ప్రణయ్, వెంకటేష్ సంధ్య ఆసియా,సత్యం, ఇక్బాల్, శివ, అజ్జు, సతీష్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మిడియా పై దాడిని తీవ్రంగా ఖండించిన నూనె రాజేశం



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) డిసెంబర్ 11 అక్షరం న్యూస్:**
హైదరాబాదులో మంగళవారం సినీ హీరో మోహన్ బాబు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాపై చేసిన దాడిని తీవ్రంగా ఖండించిన సామాజిక కార్యకర్త సాహితి వేత్త, తెలంగాణ రాష్ట్ర ఉత్తమ కవి, రచయిత సోషల్ వర్కర్ నూనె రాజేశం.ఎల్లవెల్లలా సమాజానికి సమాచారాన్ని చేరవేసి,సమాజాభివృద్ధికీ పరోక్షంగా దోహదపడే మీడియా మిత్రుల పై మోహన్‌బాబు దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను..ఇలాంటి ధాడులు మీడియా పై పునరావృతం కాకుండ ప్రభుత్వం కఠిన చట్టాలు తీసుకురావాలని నిందితులకు శిక్షలు పడేలా చూడాలని ఆయన కోరారు.

# ఫుడ్ పోయిజెన్ వరుస సంఘటనలపై మొద్దు నిద్రపోతున్న రాష్ట్ర ప్రభుత్వం

### -ముఖ్యమంత్రికి కనువిప్పు కలగాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం
### -సమర్పించిన బిఆర్ఎస్ వి రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్



**రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ డిసెంబర్ 11 (అక్షరం న్యూస్):**
ప్రభుత్వ హాస్టల్ నిర్వహణ లో వరుస ఫుడ్ పాయిజన్ సంఘటనలో రాష్ట్ర ప్రభుత్వం ముద్దు నిద్రపోతుందని బిఆర్ఎస్ వి రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ ఆరోపించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి కి కలలో వచ్చి కనువిప్పు కలిగించాలని అంబేద్కర్ విగ్రహాన్ని ప్రార్థించారు. రాష్ట్రప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం గడుస్తున్న విద్యాశాఖ మంత్రి లేదని గురుకుల సంక్షేమ శాఖ మంత్రి లేరని రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో వసతి గృహాల్లో సంవత్సర కాలంలో 50 మంది కి పైగా విద్యార్థులు మరణించారని 700 పైగా విద్యార్థులు ఫుడ్ పాయిజన్ వలన అస్వస్థతకు గురయ్యి హాస్పిటల్ బారిన పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. రోజుకో చోట ఇలాంటి సంఘటనలు జరుగుతున్న ఈ రాష్ట్ర ప్రభుత్వానికి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఇటీవలే నారాయణపేట జిల్లా మాగనూరులో 40 మంది విద్యార్థుల విషాహారం తిని తీవ్ర అస్వస్థతకు గురైన ఘటన మరువక ముందే తాజాగా నిన్నటి రోజున వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణ పరిధిలోని సాయిపూర్ ట్రైబల్ వేల్ఫేర్ గర్ల్స్ హాస్టల్ లో ఫుడ్ పాయిజన్ ఆహారం తిని 30 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటన లో హుటాహుటిన విద్యార్థినులను తాండూరు ప్రభుత్వ హాస్పిటల్ లో చేర్పించి చికిత్సను అందించారని ఇలా ఇంకెన్ని సంఘటనలు జరగాలో ఇంకెంత మంది విద్యార్థుల ప్రాణాలు బలి కావాలో ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని చెప్పాలని డిమాండ్ చేశారు. ఇప్పటికి అయిన ముఖ్యమంత్రి కళ్ళు తెరిచి ఇలాంటి సంఘటనలు జరుగకుండా అధికారులతో రివ్యూ చేసి విద్యార్థులకు మెరుగైన నాణ్యమైన ఆహారం అందించాలని కోరారు. లేనియెడల విద్యార్థులతో కలిసి రానున్న రోజుల్లో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మట్టే శ్రీనివాస్, నాయకులు ముగ్ధం అనిల్ గౌడ్, నవీన్, సంపత్, రాహుల్ అజయ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# జాతియ అథ్లెటిక్స్ లో సిల్వర్ మెడల్ గెలుపొందిన తోలెం శ్రీ తేజ ..




**భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్ 11 (అక్షరంన్యూస్)**
అథ్లెటిక్ ఫెడరేషన్ అఫ్ ఇండియ అధ్వర్యంలో ఒడిస్సా రాష్ట్రం భువనేశ్వర్ లొని కళింగ స్టేడియం లో ఈ నెల 7 వ తేదీ నుండి 11 వ తేదీ వరకు జరిగిన జాతియ జానియర్ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ లో కారకగూడెం కు చెందిన తోలెం శ్రీతేజ తెలంగాణ రాష్టానికి ప్రాతినిధ్యము వహిస్తూ 18 సంవత్సలా బాలికల విభాగం , హెప్టాత్లోన్ అంశం లో 5087 పాయింట్లు సాధించి జాతియ స్థాయి లో రజిత పతకం గెలుపొందారని భద్రాద్రి కొత్తగుడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి కె.మహిధర్ తెలిపారు . అంతేకాక కొత్త జాతియ రికార్డు ను కూడా నెలకొల్పారని తెలిపారు .ఈ సందర్భంగా శ్రీ తేజ ను మరియు కోచ్ పి .నాగేందర్ ను తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరి కె.సారంగపాణి ,జిల్లా క్రీడల అదికారి ఎం.పరంధామ రెడ్డి ,ద్రోణాచర్య అవార్డ గ్రహీత జాతియ చీఫ్ కోచ్ నాగపురి రమేశ్ , జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అద్యక్షులు డాక్టరు జి . యుగంధర రెడ్డి ,కార్యదర్శి ర్ . రాజెందర్ ప్రసాద,జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు జి .రాధాకృష్ణ అభినందించారు .



## రాష్ట్రపతి నుంచి ఎన్.పి.ఏ అవార్డు స్వీకరించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

- 2022-23 సంవత్సరానికి మహిళా ఫ్రెండ్లీ పంచాయతీ లలో ఉత్తమ పంచాయతీ గా ఎంపికైన చిల్లపల్లి గ్రామం
- 65 లక్షల నగదు బహుమానం గెల్చుకున్న చిల్లపల్లి



పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబర్-11 అక్షరం న్యూస్

మంథని మండలం చిల్లపల్లి గ్రామానికి వచ్చిన జాతీయ పంచాయతీ అవార్డు ను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్మ చేతుల మీదుగా స్వీకరించారు. బుధవారం ఢిల్లీలో నిర్వహించిన జాతీయ పంచాయతీ అవార్డుల ప్రధాన తో కార్యక్రమంలో లిపెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీలి తో కలిసి పాల్గొన్నారు. 2022-23 వ సంవత్సరంలో మహిళా ఫ్రెండ్లీ పంచాయతీలలో దేశంలోనే మంథని మండలం చిల్లపల్లి గ్రామపంచాయతీ ఉత్తమ పంచాయతీగా ఎంపిక కావడం జరిగింది. గ్రామంలోని ఆరు సంవత్సరాల పిల్లలందరినీ ఐసిడిఎస్ లో రిజిస్టర్ చేయడం, గ్రామ సభలలో మహిళలు ఉత్సాహంగా పాల్గొనడం, స్వ శక్తి మహిళా సంఘాలకు రుణాలు అందడం, మాతా శిశు మరణాలు సున్నా కు తగ్గడం, బాలికల విద్య ప్రోత్సాహం వంటి కార్యక్రమాలు అమలు చేసినందుకు చిల్లపల్లి గ్రామం ఉత్తమ గ్రామంగా ఎంపిక కావడం జరిగింది. ఉత్తమ మహిళా ఫ్రెండ్లీ గ్రామంగా ఎంపికైన చల్లపల్లి గ్రామానికి 65 లక్షల రూపాయల నగదు బహుమతి వచ్చిందని, ఈ నిధులను గ్రామ అభివృద్ధికి వినియోగించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. భవిష్యత్తులో ఇదే రీతిలో మహిళల అభ్యున్నతి కొరకు గ్రామంలో పనులు జరగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డి .పి. ఓ . వీర బుచ్చయ్య , జడ్పీ సీఈవో నరేందర్డి, డి.ఆర్. డి . ఓ . రవీందర్ , డివిజనల్ పంచాయతీ అధికారి సతీష్ కుమార్, ఎంపిడిఓ పూర్ణ చందర్ రావు, మండల పంచాయతీ అధికారి శేషా సూరి, డి.పి.ఎం రజాక్, పంచాయతీ కార్యదర్శి రాం కిషోర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నారపనేనిపల్లి గ్రామంలో వరి కోయలను తగల పెట్టవద్దని వివరిస్తూ..రైతులకు అవగాహన కల్పించిన..వైరా ఏడిఏ తుమ్మలపల్లి కరుణశ్రీ, మండల వ్యవసాయ అధికారి మంజు ఖాన్

ఖమ్మం/వైరా డిసెంబర్ 11 (అక్షరంన్యూస్)



వైరా మండలం పరిధిలోని నారపనేనిపల్లి లో వ్యవసాయ క్షేత్రాలను వైరా మండలం వ్యవసాయ సహాయ సంచాలకులు తుమ్మలపల్లి కరుణశ్రీ, మండల వ్యవసాయ అధికారి మంజు ఖాన్ సందర్శించారు.పంట పొలాలలో వరి కోయలను తగలబెడుతున్న రైతులకు తగలబెట్టడం వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ. వరి కొయ్యలను తగులు పెట్టడం వలన భూమిలో నీ సేంద్రియ కార్బన్ శాతం తగ్గుతుందని మరియు వాయు కాలుష్యం విపరీతంగా పెరుగుతుంది. అలాగే భూమినీ సారవంతంగా ఉంచే సూక్ష్మ జీవులకు హాని కలుగుతుంది. అలాగే వరి కోయిలను తగలబెట్టడం వలన భూమిలోని తేమశాతం కూడా తగ్గుతుందని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వైరా మండల వ్యవసాయ సహా య సంచాలకులు తుమ్మలపల్లి కరుణశ్రీ, మండల వ్యవసాయ అధికారి మంజు ఖాన్, ఏఈఓ లు వి. కీర్తి, ఎస్ సైదులు, రైతులు సేలం శేఖర్ రెడ్డి గూడూరు మహేందర్ రెడ్డి, ఐలూరి పూర్ణచంద్రారెడ్డి, పాలడుగు వేణు పెన్మస్త వెంకటపతి రాజు, బలరాం, మోదుకు తిరుమలి, శిలం కృష్ణారెడ్డి, శీలం శ్రీనివాసరెడ్డి లాజర్ పూసలపాడు సొసైటీ సీఈఓ కృష్ణ తదితరులు రైతులు పాల్గొన్నారు.

## 80 లక్షల ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుదారుల వివరాలు నెలాఖరు లోపు సేకరించాలి

**రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**




ప్రతి 500 ఇండ్ల దరఖాస్తుల క్షేత్రస్థాయి పరిశీలనకు ఒక సర్వేయర్ నియామకం

పకడ్బందీగా గ్రూప్ 2 పరీక్షల నిర్వహణకు చర్యలు

డిసెంబర్ 14 న డైట్ చార్జీల పెంపు లాంచ్

ఇందిరమ్మ ఇండ్లు, గ్రూప్ 2 పరీక్షల నిర్వహణ, సంక్షేమ హాస్టల్స్ లో డైట్ చార్జీల పెంపు, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రివ్యూ నిర్వహించిన మంత్రి పొంగులేటి

పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబర్ -11 అక్షరం న్యూస్

రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న సుమారు 80 లక్షల మంది వివరాలను డిసెంబర్ నెలాఖరు లోగా సంపూర్ణంగా సేకరించాలని

రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.బుధవారం రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హైదరాబాద్ లోని సచివాలయం నుంచి రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ బుర్ర వెంకటేశం, ఇతర రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి ఇందిరమ్మ ఇండ్లు, గ్రూప్ 2 పరీక్షల నిర్వహణ, సంక్షేమ హాస్టల్స్ , తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రివ్యూ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా సమీకృత కలెక్టరేట్ నుంచి అదనపు కలెక్టర్ డి.వేణు పాల్గోన్నారు.

ఈ సందర్భంగా లిమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ,లి ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచిన నేపథ్యంలో మనం చేసిన కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ డిసెంబర్ 9 వరకు ఘనంగా వేడుకలు జరిపిన అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. డిసెంబర్ 5న ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్ల యాప్ ప్రారంభించుకున్నామని అన్నారు. ప్రజాపాలన ద్వారా మనకు సుమారు 80 లక్షల వరకు ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తులు వచ్చాయని, ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా 80 లక్షల దరఖాస్తులకు సంబంధించి సంపూర్ణ వివరాలు డిసెంబర్ నెలాఖరు లోపు సేకరించాలని, ప్రతి 500 ఇండ్ల దరఖాస్తుల సర్వే కోసం ఒక సర్వేయర్ ను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.

## జర్నలిస్టులపై దాడి చేయడం సమంజసం కాదు..

- ఇలాంటి దాడులను కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు..
- మోహన్ బాబుపై వెంటనే కేసు నమోదు చేయాలి..
- జర్నలిస్టులకు కాంగ్రెస్ అండగా నిలబడుతుంది..
- తల్లాడ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వారాల అజయ్



ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 11 (అక్షరంన్యూస్)

ప్రభుత్వానికి అన్ని వర్గాలకు ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ సమాచారాన్ని సేకరించి అందజేస్తున్న జర్నలిస్టులపై దాడులు సమంజసం కాదని తల్లాడ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అజయ్ మాట్లాడుతూ మోహన్ బాబు ఆయన కుమారుడు మంచు మనోజ్ మధ్య జరుగుతున్న గొడవల గురించి కవరేజ్ కోసం వెళ్లిన టీవీ9 ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుపై మోహన్ బాబు దాడి చేయడం మంచి పద్ధతి కాదని అన్నారు. మోహన్ బాబుకు మానసిక స్థితి సరిగా లేనట్లు ఉందని అతని వెంటనే ఎర్రగడ్డలోని మానసిక రోగుల కేంద్రానికి పంపించాలని అన్నారు. ఇష్టం వచ్చినట్లుగా బౌన్సర్లను పెట్టి ఒక భయంకర వాతావరణ సృష్టిస్తున్నారని అన్నారు. అలాంటి వాటిని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహించ బోరని అన్నారు. జర్నలిస్టులపై అకారణంగా దాడులకు పాల్పడి విచక్షణ రహితంగా దాడి చేయడంమంచి పద్ధతి కాదని అయన ఎద్దేవా చేశారు.

## చదువుకునే సమయంలో ఎలాంటి చెడు అలవాట్లకు తావీయ్యకూడదు..

**హుస్నాబాద్ సీఐ కొండ్ర శ్రీనివాస్**




హుస్నాబాద్ /సిద్దిపేట డిసెంబర్ 11(అక్షరం న్యూస్ )

హుస్నాబాద్ మండలం మిర్జాపూర్ ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ హై స్కూల్ బాలికల విద్యార్థినిలకు మహిళల,బాలికల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సైబర్ నేరాల గురించి, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, గంజాయి ఇతర మత్తు పదార్థాలు, ఈవిటీజింగ్ నూతన చట్టాల గురించి హుస్నాబాద్ సీఐ కోంద్ర శ్రీనివాస్, ఎస్ఐ మహేష్, హుస్నాబాద్ షీటీమ్ బృందం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థి దశ చాలా కీలకం మీ దశను మీరే మార్చుకునే అవకాశం మీ చేతుల్లో ఉంటుంది. ఇష్టపడి చదివి ఉన్నత స్థానానికి వెళ్లాలి, సమయము దొరికినప్పుడల్లా మంచి మంచి మహానుభావుల చరిత్ర చదువుతూ ఉండాలి, కుటుంబంలో ఒక మహిళా చదువుకుంటే ఆ కుటుంబం మొత్తం బాగుపడుతుంది. ఈ రోజులలో మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారు. సోషల్ మీడియా వాట్సప్, ఫేస్బుక్, ట్విట్టర్, ఇంస్టాగ్రామ్, వాట్సప్ స్టేటస్ లలో,మీకు మీ కుటుంబానికి సంబంధించిన ఫోటోలు పెట్టి ఇబ్బందులకు గురికావద్దు. అవసరం మేరకే సోషల్ మీడియాను వాడుకోవాలి, ప్రతి విద్యార్థికి చదువు చాలా ముఖ్యం, ఎవరికన్నా ఏదైనా జరిగితే మనకెందుకులే అని నిర్లక్ష్యం చేయకుండా పోలీసులకు ఫిర్యాదు చేయాలి, ఉన్నతంగా చదువుకుని పై స్థాయికి వెళ్ళాలని కోరారు.సైబర్ నేరాలు మన తప్పిదాల వల్లే జరుగుతున్నాయి గుర్తుతెలియని వ్యక్తులు పంపించే లింకులు ఓపెన్ చేయవద్దు, మీరు కానీ మీకు తెలిసిన వారు కానీ, మీ బంధువులు కానీ, ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే జాతీయ సైబర్ సెల్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. షీటీమ్ దాని యొక్క ప్రాముఖ్యత నిర్వహించే విధుల గురించి, ఫోక్సో చట్టాలు మరియు బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాల గురించి, ఇవి టీజింగ్, గుడ్ టచ్, బాడ్ టచ్ తదితర అంశాల గురించి, సోషల్ మీడియా దాని యొక్క పరిణామాల గురించి, సైబర్ సెక్యూరిటీ, మైనర్ డ్రైవింగ్, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి అనే అంశాల గురించి, సెల్ఫ్ కాన్ఫిడెన్స్, సెల్ఫ్ డిఫెన్స్, మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100, లేదా సిద్దిపేట షీ టీమ్ నెంబర్ 8712667434 కాల్ చేసి సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ జయమాల, ఉపాధ్యాయులు, హుస్నాబాద్ షీటీమ్ బృందం సదయ్య, మహిళా కానిస్టేబుల్ ప్రశాంతి, కానిస్టేబుల్లు కృష్ణ, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## 108 వాహనం ఎక్కడ




కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, డిసెంబర్ 11 అక్షరం న్యూస్: మండలంలో అత్యవసర సేవల కోసం వినియోగించుకునే 108 వాహనం కరువైంది మండల కేంద్రంలో అందుబాటులో లేకపోవడంతో ఆపద వస్తే సేవల కోసం ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొందని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు 108 వాహనం లేక సుమారుగా 20 సంవత్సరాలు గడుస్తున్న నేటికీ మాత్రం 108 వాహనం కాల్వ శ్రీరాంపూర్ మండలానికి దిక్కే లేదని ఏమైనా ప్రమాదాలు సంభవించినప్పుడు పక్క మండలంలో ఉన్నటువంటి నూట ఎనిమిదవ వాహనం అందుబాటులోకి రావడానికి చాలా సమయం పడుతుందని పలువురు అనుకుంటున్నారు.ఎన్నిసార్లు తాజా మాజీ ప్రజా ప్రతినిధులను విన్నవించిన మండల కేంద్రానికి నూట ఎనిమిది వాహనం మాత్రం రావడం లేదు ఏంటా అని పలువురు ప్రశ్నిస్తున్నారు.రాజకీయాలకు సంబంధించిన పార్టీలకు ఓట్లు కావాలి కానీ ప్రజల ప్రాణాలు కాపాడే 108 వాహనం అవసరం లేదా ప్రశ్నిస్తున్న ఎవరు పట్టించుకోకపోవడం ఏంటో ఎవరికి తెలియడం లేదు.తక్షణమే స్పందించి నూట ఎనిమిది వాహనాన్ని మండల కేంద్రానికి తీసుకువచ్చి దానిలో ఉండే డాక్టర్స్ కి డ్రైవర్స్ కు అకామిడేషన్ కల్పించి శ్రీరాంపూర్ మండల ప్రజల సౌకర్యార్థం పనిచేస్తారని పలువురు కోరుకుంటున్నారు.

## దేశంలో పవన ఇంధన శక్తి వెనుకబడి ఉండటానికి గల కారణాలేంటి..?

- ఇంధన అవసరాలను తీర్చడంలో సౌరశక్తి కంటే వెనుకబడి ఉన్నాం..
- ఉత్పత్తి, ఉపయోగాన్ని ప్రోత్సహించడానికి తీసుకుంటున్న చర్యలేంటి..?
- లోక్ సభలో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి



ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 11 (అక్షరంన్యూస్)

ఖమ్మం: దేశంలో ఇంధన అవసరాలు తీర్చడంలో పవన శక్తి వెనుకబడి ఉండడానికి కారణాలు ఏమిటి..? అని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో ప్రశ్నించారు. పవన శక్తి ఉత్పత్తి ఉపయోగాన్ని ప్రోత్సహించడానికి తీసుకుంటున్న చర్యలేంటి..? అని పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా బుధవారం కోరారు. దీనికి కేంద్ర విద్యుత్, కొత్త పునరుత్పాధక ఇంధనం శాఖల సహాయ మంత్రి శ్రీ పాద్ యశో నాయక్ లిఖిత పూర్వక సమాధానమిచ్చారు. పవన శక్తి సామర్థ్యం ప్రధానంగా ఎనిమిది రాష్ట్రాల్లో కేంద్రీకృతమై ఉందని తెలిపారు. 2030 నాటికి 500 %+ఔ% నాన్-ఫాసిల్ ఎనర్జీ సామర్థ్యాన్ని సాధించడానికి ప్రభుత్వం పవన మరియు సౌర శక్తితో సహా అన్ని పునరుత్పాదక ఇంధన వనరులను ప్రోత్సహిస్తోంది అని తెలిపారు. 2022లో ఏర్పాటుచేసిన మంత్రిత్వ శాఖ టారిఫ్ నిర్ణయానికి సంబంధించిన ఫీడ్-ఇన్ టారిఫ్ మరియు ఇ-రివర్స్ వేలం పద్ధతులపై నివేదిక సమర్పించినట్లు తెలిపారు. ఇంకా..యూరోపియన్ యూనియన్ సహకారంతో మార్చి 2018లో గుజరాత్, తమిళనాడు తీరంలో ఆఫ్షోర్ విండ్ ఎనర్జీ ప్రాజెక్ట్ల కోసం ప్రభుత్వం సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేసిందని తెలిపారు. కొత్త, పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి కోసం కేంద్ర ప్రభుత్వం నూతన ప్రణాళిక ప్రకారం ముందుకు వెళుతోందని వివరించారు.

## వరంగల్ నగర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి..

- ప్రాధాన్యతా క్రమంలో పనులు చేపట్టాలి..
- నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలి..
- వరంగల్ నగర అభివృద్ధిపై అధికారులతో సమీక్షించిన...
- రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర
- సంబంధాల శాఖ మరియు వరంగల్ జిల్లా ఇన్-ఛార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి




ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 11 (అక్షరంన్యూస్)

హైదరాబాద్ :- వరంగల్ నగర అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మరియు వరంగల్ జిల్లా ఇన్-ఛార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఇటీవల

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ జిల్లా పర్యటనలో అక్కడి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అనేక హామీలు ఇచ్చారని, ఈ నేపథ్యంలో ప్రభుత్వ ప్రాధాన్యతలను దృష్టిలో పెట్టుకుని వరంగల్ నగర అభివృద్ధి పనులను యుద్ధ ప్రతిపాదికన చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వరంగల్ నగర అభివృద్ధిపై బుధవారం సచివాలయంలోని తన కార్యాలయంలో వరంగల్ జిల్లా మంత్రులు శ్రీమతి కొండా సురేఖ, ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డిలతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా వరంగల్ నగర అభివృద్ధి, ఐఆర్ఆర్, ఓఆర్ఆర్ , భద్రకాళి చెరువు, విమానాశ్రయం తదితర అంశాలపై ప్రధానంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ రెడ్డి గారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రతి ప్రాజెక్టు కు సంబంధించిన డీపీఆర్ లను త్వరితగతిన తయారు చేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు వరంగల్ నగరంలో నిర్మించే రింగ్ రోడ్డు జాతీయ రహదారులకు కనెక్టివిటీ ఉండేలా చూడాలని, ఈ ప్రాజెక్టుకు భూసేకరణను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని సూచించారు. ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి అవసరమైన భూసేకరణను యుద్ధప్రాతిపదికన భద్రకాళి చెరువు శుద్దీకరణపనులను వేగవంతంగా చేపట్టాలని ఆదేశించారు. ప్రాధాన్యత క్రమంలో పనులను చేపట్టి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ శాఖ కార్యదర్శి శ్రీ దాన కిశోర్, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ శ్రీదేవి, మైనింగ్ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, వరంగల్, హన్మకొండ జిల్లాల కలెక్టర్ లు డాక్టర్ సత్య శారదా, పి. ప్రావీణ్య, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు

## విజయపథంలో దూసుకెళ్తున్న ప్రజా ప్రభుత్వం..

- రాష్ట్రానికి రెండు కళ్ళుగా రేవంత్.. భట్టి విక్రమార్కలు.
- నాడు వైఎస్.. డీఎస్. నేడు రేవంత్.. భట్టి



ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 11 (అక్షరంన్యూస్)

ఓవైపు సంక్షేమం.. మరోవైపు అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజా ప్రభుత్వం విజయ పథాన దూసుకెళ్తోంది. రేవంత్, భట్టిరాష్ట్రానికి రెండు కళ్ళుగా వ్యవహరిస్తూ.. పాలనపై తిరుగులేని ఆదిపత్యాన్ని కొనసాగించడం చూస్తుంటే దివంగత నేత, నాటి సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి.. నాటి పిసిసి అధ్యక్షుడు దివంగత నేత, డీఎస్ ల జోడీ కళ్ళ ముందు కనిపిస్తోంది. రాష్ట్ర సంపదలోని ప్రతి పైసా పేదవాని ఇంటికి చేరాలన్న లక్ష్యంతో తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు మన నియోజకవర్గంలో కూడా ప్రతి ఇంటికి చేరేలా మన శాసన సభ్యురాలు శ్రీమతి మట్టా రాగమయి దయానంద్ గారు కృషి చేస్తున్నారు. తెగువతో నాటి యూపీఏ చైర్ పర్సన్ సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రకటనను నాటి హోంమంత్రి చిదంబరంతో చేయించారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత పది ఏళ్లు అధికారానికి దూరంగా ఉండాల్సి వచ్చింది అని తల్లాడ మండల యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కటికి. కిరణ్ కుమార్ అన్నారు.

## మోహన్ బాబుపై చర్యలు తీసుకోవాలని తల్లాడ తహాశీల్దార్ కు వినతి..



ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 11 (అక్షరంన్యూస్)

హైదరాబాదులో మీడియా ప్రతినిధులపై సినీనటుడు మోహన్ బాబు దురుసుగా ప్రవర్తించి దాడి చేశాడని, తక్షణమే అతనిపై చర్యలు తీసుకోవాలని బుధవారం తల్లాడ జర్నలిస్టులు తహాశీల్దారు వనజకు వినతిపత్రం అందించారు. మీడియా ప్రతినిధులపై దాడిని ఖండిస్తూ జర్నలిస్టులు నిరసన వ్యక్తం చేస్తూ ఆమెకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా తల్లాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడిపల్లి నారాయణ మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి మూల స్తంభమైన మీడియారంగంపై దాడి హేయమైన చర్యగా అభివర్ణించారు. ఒక సామాన్య మోహన్ బాబును ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన ఘనత మీడియాకే ఉందని, అటువంటి రంగంపైనే దురుసుగా ప్రవర్తించి దాడి చేయటం బాధాకరమన్నారు. తక్షణమే క్షమాపణలు చెప్పాలని, అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వినతి అందించారు. స్పందించిన తహాశీల్దార్ ఈ వినతి పత్రాన్ని ఉన్నతాధికారులకు పంపిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులుఎండి ముస్తఫా, దాసరి శ్రీనివాసరావు, చలపతి గౌడ్, గొడ్ల బాబురావు, పున్నం శ్రీనివాసరావు, వేమా విజయ్, షేక్. మెహరాజ్, నారపోగు ప్రసాద్, ఇజ్రాయేలు, బొనాసి శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

## మహిళలపై జరుగుతున్న హింసను అరికట్టాలి ..



ఖమ్మం /తల్లాడ డిసెంబర్ 11 అక్షరంన్యూస్

తల్లాడ స్థానిక కే ఎస్ ఎం కళాశాలలో మానవహక్కుల దినోత్సవం సందర్భంగా మహిళా సంఘం తల్లాడ మండల కమిటీ ఆధ్వర్యంలో మన్యం స్వరూప అధ్యక్షతన సెమినార్ జరిగింది. ఈ సెమినార్లో మహిళా సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు మాచర్ల భారతి మాట్లాడుతూ మహిళలపై హింస పెరుగుతుందని రాజ్యాంగం ప్రకారం సగభాగమైన మహిళలకు సమాన హక్కులు కల్పించాల్సిన ప్రభుత్వాలు కల్పించడం లేదని గత 10 సంవత్సరాల బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వంలో మహిళలపై విద్యార్థినులపై హింస దాడులు అత్యాచారాలు హత్యలు రెట్టింపు అయ్యాయని దీనికి ప్రభుత్వ లెక్కలే తెలియజేస్తున్నాయని అన్నారు. బిజెపి ప్రభుత్వాలు ఉన్నచోట ముఖ్యమంత్రులు మంత్రులు మహిళలను కించపరిచే విధంగా వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. మహిళలపై హింసకు పాల్పడిన వారిని రక్షించేందుకు బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని మనుధర్మ శాస్త్రం ప్రకారం మహిళలకు చదువు ఉండకూడదని భర్తలకు సేవ చేయటం పిల్లలను కనటం దేవదాసి వ్యవస్థను తీసుకొచ్చే ప్రయత్నం జరుగుతుందని దీనికి ఉదాహరణ ఇటీవల కాలంలో హైకోర్టు న్యాయమూర్తి మెజారిటీ ప్రజల అభిప్రాయం మేరకు మనుధర్మ శాస్త్రం ప్రకారం పరిపాలన కోరుకుంటున్నారని వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఇలాంటి ప్రయత్నాలు అన్నింటినీ మహిళలు చైతన్యంతో తిరుగుబాటు చేసి మహిళా చట్టాలను పట్టిష్టపరుచుకుని మహిళా వ్యతిరేక ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలని అన్నారు. మణిపూర్ లో మహిళలపై జరుగుతున్న హింసను అరికట్టాలని చట్టసభల్లో సమాన హక్కులు పొందే వరకు మహిళలు ముఖ్యంగా విద్యార్థినులు ఐక్యతతో పోరాడాలని పిలుపునిచ్చారు. పోరాటాలే భవిష్యత్తులో మన పిల్లలకు అసమానతలు వివక్ష లేని సమ సమాజాన్ని అందించగలమని అన్నారు.

ఈ కార్యక్రమంలో మహిళా సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు సేలం పక్కీరమ్మ జిల్లా కమిటీ సభ్యురాలు జాజిరి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## నేడు (గురువారం) ఎస్సీ వర్గీకరణపై ఏక సభ్య కమీషన్ బహిరంగ విచారణ .....




జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఉమ్మడి జిల్లా పరిధిలో ఖమ్మంలో నిర్వహించు బహిరంగ విచారణలో ఎస్సీ కుల సంఘ ప్రతినిధులు పాల్గొని వినతులు సమర్పించాలి..

ఖమ్మం /తల్లాడ డిసెంబర్ 11 (అక్షరంన్యూస్)

ఎస్సీ వర్గీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏక సభ్య కమీషన్ నేడు (గురువారం) ఖమ్మం జిల్లాకు విచ్చేసి షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణపై బహిరంగ విచారణ చేయనున్నారని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఖమ్మం జిల్లా కలెక్టరేట్ లో ఇట్టి బహిరంగ విచారణ ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు విచారణ కమీషన్ డా. జస్టిస్ షమీమ్ అఖ్తర్ చేపట్టనున్నట్లు, ఉమ్మడి ఖమ్మం జిల్లా (ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా)లోని షెడ్యూల్డ్ కులాల సంఘ నాయకులు అధిక సంఖ్యలో హాజరై వారి వినతులను అందజేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## డ్రైనేజీ కవర్ వేయడం పట్ల హర్షం వ్యక్తం చేసిన బీఆర్ ఎస్ నాయకులు



రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ డిసెంబర్ 11 / అక్షరం న్యూస్ : మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని 5, 6,17 వార్డులలో డ్రైనేజీ కవర్ పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో ప్రజాధనం వృధా పేరిట పత్రికలో వచ్చిన శీర్షికకు అధికారులు స్పందించడం ఆహ్వానించదగ్గ విషయమని బీఆర్ ఎస్ సీనియర్ నాయకులు బుద్దోల్ బాబు, అందె లక్ష్మణ్ రావు, షేక్ ఆరీఫ్, శ్రీనివాస్ చారి, రాజులు అన్నారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ.. మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి సిమెంట్ దిమ్మెలు వేశారన్నారు. దీంతో పాటు ప్రతి బుధవారం అంగడి రోజున గోల్డెన్ టెంపుల్ కూడలి మొత్తంగా వీధి వ్యాపారులు ఆక్రమించుకోవడం వల్ల ట్రాఫిక్ సమస్య తీవ్రమైందన్నారు. ఈ సమస్యపై సైతం అధికారులు దృష్టి సారించి పరిష్కరించాలని కోరారు.

# సినీ నటుడు మోహన్ బాబును తక్షణమే అరెస్ట్ చేయాలి..

- మీడియాపై దాడికి నిరసనగా ఖమ్మంలో జర్నలిస్టుల ర్యాలీ సీపీకి ఫిర్యాదు..
- సినీ నటుడు మోహన్ బాబుది ఉన్మాద చర్య..
- టీయూడబ్ల్యూజే టి జె ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ



ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 11 (అక్షరంన్యూస్)

రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో సినీ నటుడు మోహన్ బాబు మీడియా ప్రతినిధులపై దాడికి పాల్పడిన ఘటనలో జర్నలిస్టులు తీవ్ర గాయాలు పాలయ్యారని, దీనికి కారకులైన సినీ నటుడు మోహన్ బాబు పై కఠిన చర్యలు తీసుకొని తక్షణమే అతన్ని అరెస్టు చేయాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ( టి జె ఎఫ్) ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ డిమాండ్ చేశారు. మోహన్ బాబుది ఉన్మాద చర్య అని, ఇటువంటి ఘటనలు తిరిగి పునరావృతం కాకుండా ఉండేందుకు అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.మీడియా ప్రతినిధులపై సినీ నటుడు మోహన్ బాబు చేసిన దాడికి నిరసనగా టియుడబ్ల్యూజే (టీఎజేఎఫ్) హెచ్-143 రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఖమ్మంలో యూనియన్ సభ్యులు కదంతొక్కారు. టి యు డబ్ల్యు జే (టి జె ఎఫ్) జిల్లా అధ్యక్షుడు ఆకుతోట ఆదినారాయణ నేతృత్వంలో నల్ల జెండాల ర్యాలీ నిర్వహించారు.

అహంకారపూరితంగా మోహన్ బాబు చేసిన దాడిని నిరసిస్తూ ఖమ్మం ప్రెస్ క్లబ్ నుంచి అమరవీరుల స్థూపం మయూరి సెంటర్, పాత బస్టాండ్, మీదుగా జిల్లా పరిషత్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. నల్ల బ్యాడ్జీలు, నల్ల జెండాల చేతబూనిన టీజేఎఫ్ జర్నలిస్టుల బృందం నాయకులు, జర్నలిస్టు ప్రతినిధులు మోహన్ బాబును తక్షణం అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. అకారణంగా దాడి చేసిన మోహన్ బాబు జర్నలిస్టు సమాజానికి క్షమాపణ చెప్పాలని నినాదాలు చేశారు.

పోలీసు ఉన్నతాధికారులు , రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు జోక్యం చేసుకొని మోహన్ బాబు, ఆయన అనుచరులు, సెక్యూరిటీ సిబ్బంది మీద కేసులు నమోదు చేసి , కఠినంగా శిక్షించాలని జర్నలిస్టులు డిమాండ్ చేశారు.. డౌన్ డౌన్ మోహన్ బాబు. జర్నలిస్టు మీద దాడి సిగ్గు సిగ్గు అంటూ ఖమ్మం పట్టణంలో భారీ ర్యాలీ కొనసాగించారు. మోహన్ బాబు పై తక్షణం చర్యలు తీసుకోవాలని , లేదంటే ఆందోళనలు, నిరసన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని పోలీసులకు , రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.. ర్యాలీ అనంతరం ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ని కలిసి టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) పక్షాన జర్నలిస్టు ప్రతినిధులు,నాయకులు ఫిర్యాదు కాపీ అందజేశారు . అకారణంగా జర్నలిస్టులపై మోహన్ బాబు దాడి చేశారని. మీడియా ప్రతినిధులను గాయపరిచి అవమానపరిచి, న మోహన్ బాబు పై కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. జర్నలిస్టులపై దాడులు సరైనది కాదని, ఇటువంటి దాడులు పునరావృతం కాకుండా ఖమ్మం జిల్లా పోలీసులు చర్యలు చేపట్టాలని టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ కోరారు.

ఈకార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, రాష్ట్ర నాయకులు టీన్యూస్ సాంబశివరావు, అడపాల నాగేందర్ , ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి రజనీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు వెలుగు ప్రశాంత్ రెడ్డి, ఆర్టీవీ ఉదయ్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుద్దేటి రమేష్ బాబు, నగర కార్యదర్శి అమరవరపు కోటేశ్వర్ రావు, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యల్లమందలజగదీశ్, ప్రధాన కార్యదర్శి అశోక్, జిల్లా నాయకులు చక్రవర్తి, జానీ పాషా, ముత్యాల కోటేశ్వరరావు, బిక్కీగోపి, జీవన్ రెడ్డి, సాయి, కొరకొప్పుల రాంబాబు, పిన్ని సత్యనారాయణ,హరీష్, గణేష్, మోహన్, రవి, శ్రీధర్, నర్సింహరావు , నల్లమోతు శ్రీనివాస్ , మురళి, పానకాల రావు, రోషి రెడ్డి , సంతోష్, మందుల వెంకటేశ్వర్లు, నాగేష్, మంద వెంకటేశ్వర్లు, రంజాన్ ,మహిళా జర్నలిస్ట్ రోజా, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వేను పక్కాగా నిర్వహించాలి

రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

ప్రజాపాలన 80 లక్షల ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుదారుల వివరాలు నెలాఖరులోపు సేకరించాలి..

ప్రతి 500 ఇండ్ల దరఖాస్తుల క్షేత్రస్థాయి పరిశీలనకు ఒక సర్వేయర్ నియామకం..

పకడ్బందీగా గ్రూప్ 2 పరీక్షలు నిర్వహించాలి.

డిసెంబర్ 14న డైట్ చార్జీల పెంపు లాంచ్..

ఇందిరమ్మ ఇండ్లు, గ్రూప్ 2 పరీక్షల నిర్వహణ, డైట్ చార్జీల పెంపు, తదితర అంశాలపై.. జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి పొంగులేటి, సి.ఎస్. శాంతి కుమారి



ఖమ్మం /తల్లాడ డిసెంబర్ 11 (అక్షరంన్యూస్)

ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వేను పక్కాగా నిర్వహించాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార,

గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.బుధవారం మంత్రి, హైదరాబాద్ లోని సచివాలయం నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఇతర రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి ఇందిరమ్మ ఇండ్లు, గ్రూప్ 2 పరీక్షల నిర్వహణ, సంక్షేమ హాస్టల్స్, తదితర అంశాలపై వీడియో సమావేశం ద్వారా జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించగా, ఆన్లైన్ ద్వారా తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ చైర్మన్ బుర్ర వెంకటేశం వీడియో సమావేశం లో పాల్గొని గ్రూప్ 2 పరీక్షలు పకడ్బందీగా నిర్వహణపై సూచనలు చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా పోలీస్ కార్యాలయం నుండి సీపీ సునీల్ దత్, ట్రైనీ ఐపిఎస్ రుత్విక్ సాయి, జిల్లా కలెక్టరేట్ నుంచి అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, లు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచిన నేపథ్యంలో మనం చేసిన కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ డిసెంబర్ 9 వరకు ఘనంగా వేడుకలు జరిపిన అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. డిసెంబర్ 5న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్ల యాప్ ను ప్రారంభించు కున్నామని అన్నారు.

ప్రజాపాలన ద్వారా మనకు సుమారు 80 లక్షల వరకు ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తులు వచ్చాయని, ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా 80 లక్షల దరఖాస్తులకు సంబంధించి సంపూర్ణ వివరాలు డిసెంబర్ నెలాఖరులోపు సేకరించాలని, ప్రతి 500 ఇండ్ల దరఖాస్తుల సర్వే కోసం ఒక సర్వేయర్ ను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. పంచాయతీ, మున్సిపాలిటీ, కార్పొరేషన్లలో ఇందిరమ్మ ఇండ్ల కమిటీలను నియమించా మని, వీరిని సమన్వయం చేసుకుంటూ వివరాల సేకరణ జరగాలని, షెడ్యూల్ ముందస్తుగానే ఇందిరమ్మ కమిటీల ద్వారా ప్రజలకు తెలియజేయాలని మంత్రి సూచించారు.

ప్రస్తుతం మనం ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా సేకరించే డేటా రాబోయే 4 సంవత్సరాలు ఉపయోగపడుతుందని, ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకొని పక్కాగా వివరాల సేకరణ ఉండాలని అన్నారు. ఈ సర్వేలో ఇందిరమ్మ ఇండ్ల కోసం వచ్చిన ప్రతి దరఖాస్తు వివరాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, ప్రస్తుతం నివసిస్తున్న ఇంటి ఫోటో నమోదు చేయాలని అన్నారు.

పజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పిల్లలకు అందించే డైట్ చార్జీలను 40 శాతం పెంచిందని, డైట్ చార్జీల పెంపు లాంచ్ కార్యక్రమంతో పాటు ఈ విద్యా సంస్థలను రెగ్యులర్ గా తనిఖీ చేయాలని, ఈ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన ఆహారం అందే దిశగా కృషి చేయాలని అన్నారు. హస్టల్స్ కు సన్న రకం బియ్యం సరఫరా చేస్తున్నామని, ఇందులో అధికంగా నూక వస్తుందని ఫిర్యాదులు ఉన్నాయని వీటిని పరిశీలించి కలెక్టర్లు నాణ్యమైన బియ్యం, విద్యాసంస్థలకు చేరేలా చూడాలని మంత్రి ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ,లి ప్రజా పాలన ద్వారా సేకరించిన దరఖాస్తులలో ఇందిరమ్మ ఇండ్ల క్రింద ప్రభుత్వానికి 80 లక్షల దరఖాస్తులు వచ్చాయని, వీటిని సర్వేయర్ ద్వారా ఇంటింటికి తిరుగుతూ క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టడం జరుగుతుందని అన్నారు. జిల్లాల్లో ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎంతమంది దరఖాస్తు చేసుకున్నారు, ప్రతి 500 ఇండ్ల దరఖాస్తులు సర్వే కోసం ఒక సర్వేయర్ చొప్పున సర్వే చేసేందుకు అవసరమైన సిబ్బంది గుర్తించి వారికి శిక్షణ కార్యక్రమం 2 రోజులలో పూర్తి చేయాలని అన్నారు.

ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రజలకు యాప్ ద్వారా సిబ్బంది వివరాల సేకరణకు వస్తున్నారని ముందస్తు సమాచారం అందించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వేపై ప్రజకు విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల కోసం నూతన దరఖాస్తులు తీసుకోవడానికి వీలు లేదని, పాత దరఖాస్తుల పరిశీలన కోసం మాత్రమే సర్వే చేస్తున్నామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వే కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను భాగస్వామ్యం చేయాలని అన్నారు.

గ్రూప్ 2 పరీక్షలను ఎటువంటి పొరపాట్లు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని సీఎస్ అధికారులకు సూచించారు. డిసెంబర్ 14న జిల్లాలలో ఉన్న రెసిడెన్షియల్ పాఠశాలలు, సంక్షేమ హాస్టల్స్, మోడల్ స్కూల్స్, ఆశ్రమ పాఠశాలలు, కేజీబీవి లలో డైట్ చార్జీల పెంపు లాంచ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించాలని సీఎస్ ఆదేశించారు.

డైట్ చార్జీల పెంపు లాంచ్ కార్యక్రమానికి పిల్లల తల్లిదండ్రులను ఆహ్వానించాలని, ముఖ్యంగా తల్లి హాజరయ్యే విధంగా చూసుకోవాలని అన్నారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు డైట్ చార్జీల పెంపు లాంచ్ కార్యక్రమం జరగాలని, ఆ రోజు ప్రతి విద్యా సంస్థలలో మెనూకు సంబంధించిన వివరాల కూడిన ఫ్లెక్సీ ప్రచురణ చేయాలని అన్నారు.

పాఠశాలల్లో వంట గది నిర్వహణ, పిల్లలకు అందించాల్సిన నాణ్యమైన ఆహారం, తదితర అంశాలపై స్టాఫ్ కు అవగాహన కల్పించాలని అన్నారు. డైట్ చార్జీల పెంపు కార్యక్రమంలో మంత్రులు, జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు, పోలీసు ఉన్నతాధికారులు, రెవెన్యూ డివిజన్ అధికారులు, ఉన్నతాధికారులు పాల్గొనేలా చూడాలని సీఎస్ తెలిపారు. ఇంటింటి కుటుంబ సర్వే శుక్రవారం నాటికి పూర్తి చేయాలని, సర్వే వివరాలను ఆన్ లైన్ లో పక్కాగా నమోదు చేయాలని అధికారులకు సూచించారు. అనివార్య కారణాలవల్ల సర్వేలో పాల్గొన లేని వారు ప్రజాపాలన సేవ కేంద్రాలకు వచ్చి తమ కుటుంబ వివరాలను నమోదు చేసుకోవచ్చని సీఎస్ స్పష్టం చేశారు.లితెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ బుర్ర వెంకటేశం మాట్లాడుతూ,లి గ్రూప్ 1 %ఢ% గ్రూప్ 3 పరీక్షలను విజయవంతంగా నిర్వహించామని, ఈ సంవత్సరం చివరగా గ్రూప్ 2 పరీక్షలను డిసెంబర్ 15, 16వ తేదీలలో 2 సెషన్స్ లలో జరుగుతాయని అన్నారు. గ్రూప్ 2 పరీక్షలలో అభ్యర్థులకు ప్రత్యేకంగా ఓఎంఆర్ షీట్ అందించడం జరుగుతుందని అన్నారు. గ్రూప్ 2 పరీక్షల నిర్వహణ సంబంధించి చేసిన ఏర్పాట్లను, పాటించాల్సిన నియమాలను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రతి పరీక్ష చాలా కీలకమని, ఎక్కడ ఎటువంటి చిన్న పొరపాటు జరగకుండా పకడ్బందీగా పరీక్షను నిర్వహించాలని చైర్మన్ కలెక్టర్లను కోరారు.

ప్రతి అభ్యర్థికి ఓఎంఆర్ షీట్ ప్రత్యేకంగా ఉన్నందున పరీక్ష హాలులో అభ్యర్థి రాకపోయినా అతని స్థానంలో ఓఎంఆర్ షీట్ ప్రశ్నాపత్రం అలాగే పెట్టాలని, ఒకరి ఓఎంఆర్ షీట్ మరొకరికి ఇవ్వడానికి వీలు లేదని, పరీక్షా కేంద్రాలకు అభ్యర్థులు సకాలంలో చేరుకునేలా ముందుగానే విస్తృత ప్రచారం జిల్లాలలో కల్పించాలని, పరీక్ష సమయాలు, గేటు ఏ సమయంలో మూసి వేస్తాం వంటి అంశాలు విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో సర్వే జరుగుతుందని, 589 గ్రామ పంచాయతీ పరిధిలో 589 మంది, పట్టణ ప్రాంతాల్లో 125 వార్డులకు 125 అధికారులను నియమించి సర్వే చేపట్టామని అన్నారు. జనాభా అధికంగా ఉన్న గ్రామాలు, మున్సిపల్ వార్డులలో అదనపు లాగిన్ లు అవసరమని ప్రభుత్వానికి నివేదిక అందించామని, అదనపు లాగిన్ రాగానే సర్వేకు సిద్ధం చేసే విధంగా అంగన్ వాడి టీచర్లు, ఇతర సిబ్బందిని సన్నద్ధం చేశామని అన్నారు.

ఈ వీడియో సమావేశంలో డి.ఆర్.డి.ఓ. సన్యాసయ్య, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, డి.ఆర్.ఓ. రాజేశ్వరి, అర్డిఓలు, ఎస్.సి.డి. ఓ. కస్తాల సత్యనారాయణ, డి.పి.ఓ. ఆశాలత, బి.సి. అభివృద్ధి అధికారి జి. జ్యోతి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పులి సంచరిస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.



ములుగు/నూగూరు వెంకటాపురం/డిసెంబర్ 11/ అక్షరం న్యూస్:-

మండలంలో పెద్దపులి సంచరిస్తుందని అటవీ శాఖ అధికారులు గుర్తించినందున ప్రజలు అప్రమత్తంగా ఉండా లని వెంకటాపురం సబ్ ఇన్స్పె క్టర్ కొప్పుల తిరుపతిరావు బుధవారం సాయం త్రం పత్రికా ప్రకటన విడుదల చేశారు.మండలం లోని భోదాపురం,ఆలుబాక,పెంకవాగు,తిప్పాపురం,సీతారాంపురం,రామచంద్రాపురం,గ్రామ శివారులలో పెద్దపులి సంచరిస్తున్నట్లు అటవీ శాఖ అధికారులు ధ్రువీకరించారని అన్నారు. ఆయా గ్రామాల ప్రజలు వ్యవసాయ పనుల నిమిత్తం పశువుల మేతకు ఒంటరిగా వెళ్లవద్దని సూచించారు.ఏ ప్రాంతంలోనైనా పులి సంచారం తెలిసిన వెంటనే అటవీ శాఖ అధికారులకు లేదా పోలీసు అధికారులకు సమాచారం అందించా లని అన్నారు.ఎవరైనా పెద్దపులిని పట్టుకోవా లని లేదా విష ప్రయోగం చేసి చంపాలని ప్రయ త్నిస్తే వన్యప్రాణి సంరక్షణ చట్టం క్రింద కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చ రించారు.ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి పెద్దపులి సంచార సమాచారాన్ని తెలిసిన వెంటనే సంబంధిత అధికారులకు తెలియపర చాలని ఎస్సై కొప్పుల తిరుపతిరావు కోరారు.

## పొరపాట్లు లేకుండా పక్కాగా గ్రూప్ 2 పరీక్షలు నిర్వహించాలి.....



అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి

డిసెంబర్ 15, 16న రెండు సెషన్స్ లలో గ్రూప్ 2 పరీక్షలు నిర్వహణ..

పరీక్షా సమయం ముగిసే వరకు హాల్ విడిచి ఎవరూ బయటికి వెళ్ళవద్దు..

28 వేల 101 మంది అభ్యర్థులు పరీక్షలు రాసేందుకు జిల్లాలో 85 పరీక్షా కేంద్రాలు సిద్ధం..

గ్రూప్2 పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన అదనపు కలెక్టర్..

ఖమ్మం /తల్లాడ డిసెంబర్ 11 (అక్షరంన్యూస్)

జిల్లాలో ఎటువంటి పొరపాట్లు లేకుండా పక్కాగా గ్రూప్ 2 పరీక్షలు నిర్వహించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అధికారులకు అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్, గ్రూప్ -2 పరీక్షా ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా లిఅదనపు కలెక్టర్ మాట్లాడుతూ,లి షెడ్యూల్ ప్రకారం డిసెంబర్ 15, 16 తేదీలలో ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 12-30 గంటల వరకు, తిరిగి మధ్యాహ్నం 3.00 గంటల నుంచి సాయంత్రం 5-30 వరకు రెండు సెషన్ లలో గ్రూప్ 2 పరీక్షలు సజావుగా జరిపేందుకు ఏర్పాట్లు పక్కాగా జరగాలని అధికారులకు అదనపు కలెక్టర్ సూచించారు. ఖమ్మం జిల్లాలో 28 వేల 101 మంది అభ్యర్థులు గ్రూప్ 2 పరీక్షలకు హాజరయ్యేందుకు జిల్లాలో మొత్తం 85 పరీక్షా కేంద్రాలు సిద్ధం చేశామని, ఇద్దరు రీజనల్ కోఆర్డినేటర్ల ఆధ్వర్యంలో 85 పరీక్షా కేంద్రాలు పని చేస్తాయని అన్నారు. విజయ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా. వి. చిన్నయ్య రీజినల్ కోఆర్డినేటర్ -1గా 40 పరీక్షా కేంద్రాలు, ఎస్.బి.ఐ.టి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. రాజకుమార్ రీజనల్ కోఆర్డినేటర్- 2గా 45 పరీక్షా కేంద్రాలను పర్యవేక్షిస్తారని అన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి, రెవెన్యూ డివిజన్ అధికారుల ఆధ్వర్యంలో స్ట్రాంగ్ రూమ్ పని చేస్తుందని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రశ్న పత్రాలను పరీక్షా కేంద్రాలకు తరలించేందుకు వీలుగా ఎంపిడిఓ లను జాయింట్ రూట్ అధికారులుగా, ప్రతి 3 నుంచి 5 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసేందుకు తహసీల్దారులను ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారులుగా నియమించామని అన్నారు.ప్రశ్నా పత్రాలను భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్ వద్ద అవసరమైన జాగ్రత్తలు పాటించాలని అన్నారు. డిసెంబర్ 14న పరీక్షల నిర్వహణ పై పరీక్షా కేంద్రాల వారిగా చీఫ్ సూపరింటెండెంట్, ఇన్విజిలేటర్ లు సమావేశాలు నిర్వహించుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఒకరోజు ముందు పరీక్ష కేంద్రం పరిసరాలను చీఫ్ ఇన్విజిలేటర్ క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. పరీక్షా కేంద్రం కాంపౌండ్ వాల్ దగ్గర కిటికీలు, చెట్లు ఏవైనా ఉన్నాయా పరిశీలించాలని, ఎట్టి పరిస్థితులలో ఎటువంటి అవకతవకలకు ఆస్కారం ఉండకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు.

పోలీస్ బందోబస్తుతోనే ప్రశ్నా పత్రాల తరలింపు ఉండాలని అదనపు కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఎంపీడీవోలు జాయింట్ రూట్ అధికారులుగా వ్యవహరించాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, ఏసీపీ ఎన్. నర్సయ్య, రీజినల్ కో ఆర్డినేటర్ లు డా. వి. చిన్నయ్య, డా. జి. రాజ్ కుమార్, జిల్లా వైద్య శాఖ అధికారి బి. కళావతి బాయి, పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ లు, కలెక్టరేట్ ఏ.ఓ. అరుణ, రవాణా శాఖ, పోలీస్ అధికారులు, మునిసిపల్ అధికారులు, ఎంపీడీఓ., తహశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## మీడియాపై దాడి పిరికిపంద చర్య.



ఏ ఎన్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి.

ములుగు/నూగూరు వెంకటాపురం/డిసెంబర్ 11/ అక్షరం న్యూస్:-

విలక్షణ సినీ నటుడు మోహన్ బాబు మీడియా ప్రతినిధులపై దాడి చేయడం రాజ్యాంగ విరుద్ధం అని ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహామూర్తి అన్నారు.మీడియా ప్రతిని దులపై జరిగిన దాడిని ఆయన తీవ్రంగా ఖండిం చారు.దేశంలో మీడియా సంస్థలు ప్రతినిధుల పైన దాడులు రోజురోజుకు తీవ్రం అవుతున్నాయని ఆవేదన చెందారు.మీడియా పైన జరిగిన దాడిని పౌరుల భావ ప్రకటన స్వేచ్ఛ పైన జరిగిన దాడిగా ఆయన అభివర్ణించారు.మీడియా పై ఆధారపడి అంచలంచలుగా ఎదిగిన సినీ నటు డు మోహన్ బాబు దాడి చేయడం హేయమైనా చర్యగా అభివర్ణించారు.ఆదివాసీ నవని ర్మాణ సేన మీడియా ప్రతినిధులకు అండగా ఉంటుం దని పేర్కొన్నారు.దీన్ని ప్రతి పౌరుడు ఖండించాలని ప్రజలను కోరినారు.ప్రజలకు పాలకులకు వారధిగా ఉండే మీడియాకు భద్రత కల్పించా ల్సిన అవసరం పాలకులపై ఉందని అన్నారు.

## నార్సింగి మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం



- పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ డిసెంబర్ 11 / అక్షరం న్యూస్ : పారదర్శక పాలన అందించాలని నూతన పాలకవర్గానికి మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలక వర్గం ప్రమాణ స్వీకారం బుధవారం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమంలో నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ కోట వేణుగౌడ్, వైస్ చైర్మన్ క్యాతం దశరథ్ యాదవ్‌లు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం నూతన చైర్మన్ కోట వేణు గౌడ్ మాట్లాడుతూ నార్సింగి మార్కెట్ అభివృద్ధికి కృషి చేస్తామని, అందుకు నాయకులు, వ్యాపారులు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ హాజరై నూతన సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మక్కన్ సింగ్, రాజ్ ఠాకూర్, ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్, చైర్మన్లు, కౌన్సిలర్లు, పార్టీ కార్యకర్తలు, పార్టీ సీనియర్ నాయకులు, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేఎంసీలో సీఎం కప్పు అట్టహాసంగా ప్రారంభించిన కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర



రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ డిసెంబర్ 11 / అక్షరం న్యూస్ : తెలంగాణ ప్రభుత్వం సీఎం కప్ కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం జరిగిందని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర అన్నారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని డాన్ బాస్కో స్కూల్లో తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన చీఫ్ మినిస్టర్స్ కప్ 2024 రాష్ట్ర వ్యాప్త క్రీడా కార్యక్రమంను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మద్దెల లతా ప్రేమ్ గౌడ్, నార్సింగి మున్సిపాలిటీ చైర్మన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ లతో కలిసి కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. అట్టడుగు స్థాయిలో ప్రతిభను పెంపొందించడం, రాష్ట్రవ్యాప్తంగా స్థిరమైన క్రీడా పర్యావరణ వ్యవస్థను నిర్మించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్ర, ఎంఈఓ, పోటీలో పాల్గొనే వివిధ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటుకున్న టౌన్ ఎస్ఐ విజయలక్ష్మి





భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ డిసెంబర్ 11 /అక్షరం న్యూస్ : పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో ప్రధాన రహదారి లో ఒక దగ్గర భారీ గుంతలు ఏర్పడి ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారింది. చాలా రోజుల నుంచి గుంతలు ఏర్పడి ప్రయాణికులు వాహనాలు గుంతలలో పడి ఇబ్బందులు పడుతున్నారు.

ఈ నేపథ్యంలో గుంతలను గమనించిన టౌన్ ఎస్ఐ విజయలక్ష్మి ఎలాగైనా గుంతలను పూడిపించాలని నిర్ణయించుకున్నారు. తమ సొంత ఖర్చులతో సిమెంట్, గ్రావెల్, ఇసుక, తెప్పించి ఈ రోజు గుంతలను పూడ్పించారు.వాహనదారుల ఇబ్బందులను గుర్తించి గుంతలను పూడిపించిన ఎస్సై మేడంకు స్థానికులు ధన్యవాదాలు తెలిపారు.

## గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి



కరీంనగర్/ చిగురుమామిడి/డిసెంబర్ 11(అక్షరం న్యూస్)

చిగురుమామిడి మండలంలోని బొమ్మనపల్లి గ్రామానికి చెందిన దరిపల్లి రవి మంగళవారం టాటా ఎస్ వాహనం ఢీకొని గాయపడిన విషయం తెల్సిందే. ఆయనను కరీంనగర్‌లోని ఓ ఆస్పత్రికి తరలించగా.. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. రవి మంగళవారం మధ్యాహ్న సమయంలో గ్రామం నుంచి ద్విచక్రవాహనంపై ఇంటికి వెళు తున్నాడు. అదే సమయంలో టాటా ఎస్ వాహన డ్రైవర్ కొంకట రాజు అతివేగంగా.. అజాగ్రత్తగా వచ్చి రవిని ఢీకొన్నాడు. ఈ సంఘటనలో తీవ్రంగా గాయపడిన రవిని కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు ప్రయత్నించినా ఫలితం దక్కలేదు. చికిత్స పొందుతూ చనిపోయాడు. రవి భార్య జోత్స్న ఫిర్యాదు మేరకు ప్రమాదానికి కారణమైన టాటా ఎస్ వాహనం డ్రైవర్ కొంకట రాజు, వాహనం యజమాని కొంకట శ్రీనివాసులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## ప్రకృతి సౌందర్యానికి పర్యావరణమే మూలాధారం



ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ డా.బూసిరెడ్డి శంకర్ రెడ్డి

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ డిసెంబర్ 11 /అక్షరం న్యూస్ : గీతా జయంతి సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సుందరీకరణలో భాగంగా ప్రిన్సిపల్ డా.జాన్ మిల్టన్ గారి ఆధ్వర్యంలో భద్రాద్రి పట్టణ ప్రముఖ పర్యావరణ ప్రేమికుడు డా.గోళ్ళ భూపతిరావు సలహాలతో కళాశాల ప్రణాళిక మరియు అభివృద్ధి కమిటీ చైర్మన్ డా. బూసిరెడ్డి శంకర్ రెడ్డి పాల్గొని మొక్కలు నాటడం జరిగింది.ఈ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ డా.బూసిరెడ్డి శంకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రకృతి సౌందర్యానికి పర్యావరణమే మూలాధారం అని అవకాశం ఉన్న ప్రతి చోట మొక్కలు నాటి సుందర నందనవనాలుగా తయారు చేయాల్సిన బాధ్యత ప్రతి వ్యక్తిపై ఉందని పేర్కొన్నారు.భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులను ఉన్నతంగా తీర్చేదిద్దాల్సిన బాధ్యత అధ్యాపక బృందం తీసుకోవాలని, ఐటీసీ మరియూ భద్రాచలం పట్టణ మరియూ చుట్టుప్రక్కల ప్రాంతంలోని ప్రముఖుల దాతలందరి సహాయ సహకారాలు తీసుకొని తాము కళాశాల అభివృద్ధి పనుల కోసం కృషి చేస్తామని డా.బూసిరెడ్డి శంకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం తో పాటు సిబ్బంది పాల్గొన్నారు

## 24గంటల్లో మోహన్ బాబును అరెస్ట్ చేయకపోతే తన ఇంటిని ముట్టడిస్తాం : భద్రాచలం జర్నలిస్టుల జేఏసి




భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ డిసెంబర్ 11/ అక్షరం న్యూస్ : తెలంగాణ రాష్ట్ర రాజదాని హైదరాబాద్ నగరంలో టీవీ9 ప్రతినిధి రంజిత్ పై దాడి చేసిన మోహన్ బాబును వెంటనే అరెస్ట్ చేసి చట్ట పరమైన చర్యలు తీసుకుని శిక్షించాలని భద్రాచలం జర్నలిస్టుల జేఏసీ అధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. మోహన్ బాబుపై హత్యాయత్నం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని, 24 గంటల్లో అరెస్ట్ చేయకపోతే భద్రాచలం జర్నలిస్టుల జేఏసి అధ్వర్యంలో మోహన్ బాబు ఇంటిని ముట్టడిస్తామని భద్రాచలం జర్నలిస్ట్ జేఏసి హెచ్చరించింది. పట్టణంలోని ప్రధాన రహదారిపై ర్యాలీ అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు నినాదాలు చేసి నిరసన తెలిపి ఆర్డీవో దామోదర్ కు మెమోరాండం అందించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం జర్నలిస్టుల జేఏసి నాయకులు పాల్గొన్నారు.

## గీర్వాణి విద్యాలయంలో గీతా జయంతి



చొప్పదండి /కరీంనగర్,డిసెంబర్ 11 (అక్షరం న్యూస్ )

చొప్పదండి పట్టణం లోని గిర్వాణీ విద్యాలయం లో కాలగమనంలో మరుగునపడిన నేటి ఉరుకుల పరుగుల జీవితంలో మన పూర్వీకులు ప్రసాదించిన అద్భుతమైన భగవద్గీతను నేటితరం వారు మరచిపోయిన దురదృష్టకరమైన పరిస్థితుల్లో మహా జ్ఞానాన్ని నేటి విద్యార్థులకు ప్రబోధించేలా నేటి గీతా జయంతి ఉత్సవాలలో అలరించిన కృష్ణార్జునుల గీతోపదేశ సన్నివేశం ద్వారా విద్యార్థులకు అవగాహన కలిగించారు . ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అందుర్తి లత, పాఠశాల కోఆర్డినేటర్స్ కోడూరి నాగరాజు, సిరిపురం శ్రీనివాస్, యోగా మాస్టర్ సత్తినేని శ్రీనివాస్, ఉపాధ్యాయులు సుమలత, సిరి చందన, కీర్తి ప్రియ, అక్షయ, హైమావతి, సంజన, అనూష ,విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో 13,14 తేదీల్లో ఆటల పోటీలు

చొప్పదండి/ కరీంనగర్,డిసెంబర్ 11 (అక్షరం న్యూస్ )

నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో డిసెంబర్ 13,14వ తేదీల

లో చొప్పదండి లోని అప్పర్ ప్రైమరీ పాఠశాల ప్రభుత్వ పాఠశాల మైదానం లో (బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ ) ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందని, కబడ్డీ,వాలీబాల్, రన్నింగ్,బ్యాట్మెంటన్ క్రీడ పోటీలు నిర్వహించడం జరుగుతాయని నెహ్రూ యువకేంద్రం ఆర్గనైజర్ చల్ల అనూష్ తెలిపారు.

కావున పోటీల్లో పాల్గొనే వారు వాలంటీర్ చల్లా అనూష్ ని సంప్రదించగలరు. లెదాఫోన్ నెంబర్ :8500640805 లో సంప్రదించగలరు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609